సంపుటి : 18
సంచిక : 184
Vol : 18
Issue : 184



RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శుక్రవారం 18 సెప్టెంబర్ 2026
Warangal, Friday 18 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00


WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



# అదిగో... ఇదిగో...



తాజాగా మరో రెండు ముహూర్తాలు ఖరారు?

## మోడీ కేబినెట్ ప్రక్షాళనకు వరుసగా వాయిదాలు

- ఈసారైనా విస్తరణ జరిగేనా...
- ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్...
- ఆర్థికమంత్రిగా ఊహించని వ్యక్తి..!

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు ప్రధాని మోడీ ఇప్పటికే నిర్ణయించిన పలు ముహూర్తాలు దాటిపోయాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు, స్వాతంత్ర దినోత్సవం, బీజేపీ సంస్థాగత మార్పులు.. ఇలా పలు డెడ్ లైన్లు మారిపోయాయి. అయినా ఇంకా కేబినెట్ ప్రక్షాళన జరగలేదు. అలా అని ఇప్పట్లో కేబినెట్ ప్రక్షాళన చేసే పరిస్థితి లేదా అంటే అదీ కాదు. ఢిల్లీలో కాక్రోచ్‌ల ఉద్యమం తర్వాత కేంద్ర ప్రభుత్వంలో భారీ ప్రక్షాళన జరగాల్సిందేనని ఆరెస్సెస్ తేల్చిచెప్పేసింది. ఈ నేపథ్యంలో కేబినెట్ ప్రక్షాళనకు ప్రధాని మోడీ తాజాగా మరో రెండు ముహూర్తాల్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో సెప్టెంబర్ 26న 'శ్రాద్ధ' కాలం ప్రారంభానికి ముందే లేదా దసరా (అక్టోబర్ 20) సమయంలో కేబినెట్ (మిగతా 2లో...)



# ఉప్పుకు ముప్పు

- సాల్ట్ ఉత్పత్తిపై ప్రకృతి పంజా
- దేశంలో గణనీయంగా తగ్గుతున్న ఉత్పత్తి
- ప్రపంచంలోనే మూడో ఉత్పత్తిదారు భారత్
- ప్రస్తుతం సంక్షోభం దిశగా పరిస్థితులు

**పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ :** వాతావరణ మార్పుల ప్రభావం దేశంలోని కీలక రంగాలపై తీవ్రంగా పడుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఉప్పు ఉత్పత్తిదారుగా ఉన్న భారత్‌లో ఇప్పుడు ఉప్పు సంక్షోభం స్పష్టంగా కనిపిస్తోంది. అకాల వర్షాలు, తరచూ సంభవిస్తున్న తుపానులు, రుతు పవనాల తీరులో మార్పులు వంటి కారణాలతో ఉప్పు ఉత్పత్తి తీవ్రంగా తగ్గిపోతున్నది.

ముఖ్యంగా దేశంలోనే అత్యధికంగా ఉప్పును ఉత్పత్తిచేసే గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లోని ఉప్పు రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. భారత్‌లో ఏటా సగటున 30.7 మిలియన్ టన్నుల ఉప్పు ఉత్పత్తి అవుతుంది. ఇందులో సింహభాగం, అంటే దాదాపు 85 నుంచి 87 శాతం గుజరాత్ నుంచే వస్తుంది. సంప్రదాయబద్ధంగా సముద్రపు నీటిని గానీ, భూగర్భంలోని ఉప్పునీటిని గానీ విశాలమైన మడుల్లోకి (ప్యాన్‌లు) పంపి, సూర్యరశ్మికి ఆవిరయ్యేలా (మిగతా 2లో...)

# ఏసీబీకి పట్టుబడ్డ సీఐ,ఎస్ఐ

- కీసరలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్న జనం
- రూ.5 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పోలీసులు
- జిల్లాలో హాట్‌టాపిక్‌గా వీరి వ్యవహారం...



**పీపుల్స్‌డైరీ-మేడ్చల్ మల్కాజిగిరి :** అవినీతి ఆరోపణలతో ఇద్దరు పోలీసు అధికారులు ఏసీబీకి పట్టుబడటంతో కీసరలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎస్సై, సీఐ అరెస్ట్ కావడంతో కొందరు స్థానికులు పోలీస్ స్టేషన్ ఎదుట బాణసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమపై గతంలో అధికారులు వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తున్న స్థానికులు.. ఏసీబీ చర్యలను స్వాగతిస్తూ నినాదాలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కీసర పోలీస్ స్టేషన్ పరిసరాల్లో కొద్దిసేపు సందడి వాతావరణం కనిపించింది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు వ్యవహారంలో లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై ఏసీబీ (మిగతా 2లో...)

# తగ్గేదేలే...

దేశ ఇంధన భద్రతకే మా తొలి ప్రాధాన్యం..



## అమెరికా 100 శాతం టారీఫ్‌లపై భారత్ స్పందన

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** రష్యా, ఇరాన్‌ల నుంచి క్రూడాయిల్ కొనుగోలు చేసే భారత్, చైనా సహా ఇతర దేశాలపై 100 శాతం వరకు సుంకాలను విధించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అధికారం కల్పించేందుకు బిల్లుకు అమెరికా చట్టసభలు ఆమోదించాయి. ఈ పరిణామంపై భారత్ గురువారం స్పందించింది. తమ 140 కోట్ల మంది ప్రజలకు ఇంధన భద్రతను అందించడానికి కట్టుబడి ఉన్నామని ఈ మేరకు భారత విదేశాంగ శాఖ (వీజూూ) ఒక ప్రకటనలో తెలిపింది. "అమెరికా కాంగ్రెస్‌లో 'రష్యా, ఇరాన్‌లపై నిషేధ చట్టం' ఆమోదం పొందడాన్ని భారత ప్రభుత్వం గమనించింది. ఈ విషయమై జరుగుతున్న తదుపరి పరిణామాలను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. (మిగతా 2లో...)



# భూ సర్వేలో వెలుగులోకి నిజాలు..

- బండి అనితదే భూమని తేల్చిన గ్రామస్తులు
- సాక్ష్యం చెప్పిన విక్రయదారులు...

**పీపుల్స్‌డైరీ-భూపాలపల్లి :** రేగొండ మండలం రామన్నగూడెం తండాకు చెందిన బండి మల్లయ్య కూతురు బండి అనితకు చెందిన 3.15 ఎకరాల భూమిని తప్పుడు పత్రాలతో పట్టా చేయించి లాక్కునే ప్రయత్నం జరుగుతోందంటూ 'పీపుల్ డైరీ' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనాలకు స్పందించిన రెవెన్యూ అధికారులు ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి గురువారం క్షేత్రస్థాయిలో భూ సర్వే చేపట్టారు.

**బాధితురాలికి అండగా గ్రామస్తులు....**

సర్వే సందర్భంగా ఒక పేద కుటుంబానికి అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాధిత మహిళ అనితకు అండగా నిలిచారు. (మిగతా 2లో...)

# పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షల తేదీలు విడుదల

## టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఆప్‌డేట్...

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో పోలీసు ఉద్యోగాల కోసం అప్లై చేసుకున్న అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇటీవలె దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. ఈ క్రమంలోనే తాజాగా పోలీస్ ఉద్యోగాల రాతపరీక్షల తేదీలను టీఎస్ఎల్‌పీఆర్‌బీ ప్రకటించింది. ఎస్ఐ పోస్టులకు నవంబర్ 29వ తేదీన.. కానిస్టేబుల్ పోస్టులకు డిసెంబర్ 20వ తేదీన రాతపరీక్షలు నిర్వహించనున్నట్లు తాజాగా వెల్లడించింది.

రాష్ట్ర హోంశాఖ పరిధిలోని పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో మొత్తం 7437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాల కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పోలీస్ ఉద్యోగాల కోసం మొత్తం 5,77,064 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ వీవీ శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది.. కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది (మిగతా 2లో...)

# కేసీఆర్‌కు మొదటి నుంచే భూములున్నాయి...



2లో

- నేను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించా..
- కేసీఆర్, రేవంత్ ఆస్తులపై విచారణకు సిద్ధమా...
- సీఎం వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్...



# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ షురూ

పట్టభద్రుల ఓటరు జాబితా షెడ్యూల్ విడుదల

పాత ఓటర్లు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే...

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్--ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలు 2027 మార్చిలో ఖాళీ కానున్న నేపథ్యంలో కొత్త ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు.

గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు 2026 నవంబర్ 1ని అర్హత తేదీగా నిర్ణయించారు. ఈ నియోజకవర్గాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకునే అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో నమోదు కావాలంటే సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండటంతో పాటు, అర్హత తేదీకి ముందు కనీసం మూడేళ్లుగా గుర్తింపు పొందిన డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి ఉండాలి.

ఓటర్ల నమోదు ప్రక్రియకు నోటిఫికేషన్: సెప్టెంబర్ 28, 2026, అర్హత తేదీ నవంబర్ 1, 2026, ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 6-2026, ముసాయిదా ఓటర్ల జాబితా (మిగతా 2లో...)

# పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షల తేదీలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు.

దీంతో పోలీస్ ఉద్యోగాల రాతపరీక్షలకు భారీ స్థాయిలో పోటీ నెలకొననుంది. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్‌టికెట్లు, పరీక్ష కేంద్రం, సమయం వంటి వివరాలను అధికారికంగా విడుదల చేసే సూచనల ప్రకారం పరిశీలించుకోవాల్సి ఉంటుందని సూచించారు.

**ఎస్ఐ రాతపరీక్ష: నవంబర్ 29, 2026**

**కానిస్టేబుల్ రాతపరీక్ష: డిసెంబర్ 20, 2026**

**మొత్తం పోలీసు ఉద్యోగాలు: 7,437**

**మొత్తం దరఖాస్తుదారులు: 5,77,064**

**ఎస్ఐ పోస్టులకు దరఖాస్తులు: 1,60,756**




**కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తులు: 3,89,356**

పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రాతపరీక్షకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని అధికారులు సూచిస్తున్నారు. పరీక్షకు సంబంధించిన తదుపరి మార్గదర్శకాలు, హాల్‌టికెట్ విడుదల తేదీ, పరీక్ష కేంద్రాల వివరాలను టీఎస్ఎల్‌పీఆర్‌బీ అధికారిక ప్రకటనల ద్వారా తెలుసుకోవచ్చు.

# ఉప్పుకు ముప్పు...

(మొదటి పేజీ తరువాయి)

చేయడం ద్వారా ఉప్పును తయారు చేస్తారు. ఈ ప్రక్రియకు సుదీర్ఘమైన పొడి వాతావరణం, తగినంత సూర్యరశ్మి అవసరం. వర్షపాతం వీలైనంత తక్కువగా ఉండాలి. కానీ మారుతున్న వాతావరణ పరిస్థితులవల్ల ఈ ప్రక్రియకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. గుజరాత్‌లోని కచ్ ఎడారి ప్రాంతం, తమిళనాడులోని తూత్తుకుడి, మరక్కాణం వంటి తీరప్రాంతాల్లోని ఉప్పు క్షేత్రాలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. అకాల వర్షాలు కురవడంవల్ల మడుల్లోని ఉప్పునీటి గాఢత తగ్గిపోతున్నది.

దాంతో నీరు ఆవిరయ్యే ప్రక్రియ నెమ్మదిస్తున్నది. కొన్నిసార్లు తయారైన ఉప్పు స్ఫటికాలు వర్షపు నీటిలో కొట్టుకుపోతున్నాయి. దీనివల్ల ఉత్పత్తికాలం తగ్గిపోవడమే కాకుండా, దిగుబడి కూడా గణనీయంగా పడిపోతున్నది. గుజరాత్‌లో రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభం కావడం లేదా ఎక్కువకాలం కురవడంవల్ల ఉప్పు తయారీ సీజన్ ఆలస్యమవుతోంది. తమిళనాడులోనూ ఇదే పరిస్థితి నెలకొనడంతో, కొన్నిసార్లు అక్కడి వ్యాపారులు గుజరాత్ నుంచి ఉప్పును దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది.

ఈ సమస్యను అధిగమించేందుకు పరిశోధనా సంస్థలు ప్రత్యామ్నాయ టెక్నాలజీలపై దృష్టి సారించాయి. ప్రతికూల వాతావరణంలోనూ నీటిని వేగంగా ఆవిరిచేసే పద్ధతులపై ప్రయోగాలు జరుగుతున్నాయి. అయితే ఈ టెక్నాలజీలు ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నాయి. పెద్ద ఎత్తున క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో దేశీయ ఉప్పు ఉత్పత్తిపై మరింత ప్రభావం పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# భూ సర్వేలో వెలుగులోకి నిజాలు..

(మొదటి పేజీ తరువాయి)

కొన్నేళ్లుగా తమ కళ్ల ముందే జరిగిన నిజాలను అధికారులకు వివరిస్తూ, ఈ భూమి బాధితురాలిదేనని స్టేట్ మెంట్ లు ఇచ్చారు.

**సాక్ష్యం చెప్పిన విక్రయదారులు...**

అంతేకాదు, ఈ భూమిని బండి మల్లయ్య కుటుంబానికి విక్రయించిన అన్వర్ భార్య స్వయంగా సర్వేలో పాల్గొని, తాము ఈ భూమిని బండి మల్లయ్య కుటుంబానికే అమ్మినాము అని అధికారులకు స్టేట్ మెంట్ ఇచ్చింది. అలాగే అన్వర్ కుటుంబానికి భూమిని అమ్మిన అసలు పట్టాదారు రాంరెడ్డి వారసుడు కూడా సర్వేలో పాల్గొని, ఈ భూమిని మొదట తాము అన్వర్ కుటుంబానికి అమ్మితే, అన్వర్ తిరిగి బండి మల్లయ్యకు అమ్మాడని, కాబట్టి ఈ భూమి పూర్తిగా బండి మల్లయ్య కుటుంబానికి చెందుతుందని స్పష్టం చేశారు. ఈ సర్వేతో భూ వివాదంలో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ షురూ..!

(మొదటి పేజీ తరువాయి)

నవంబర్ 25-2026, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ నవంబర్ 25-డిసెంబర్ 10, 2026, తుది ఓటర్ల జాబితా డిసెంబర్ 30, 2026

**ఇప్పటికే ఓటు ఉన్నా.. మళ్లీ దరఖాస్తు**

ఈసారి ఓటర్ల నమోదులో కీలకంగా గమనించాల్సిన అంశం ఉంది. గతంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు కూడా కొత్తగా ఫారం-18 సమర్పించాల్సి ఉంటుంది అని తెలంగాణ సీఈఓ సూచించారు. అందువల్ల గతంలో ఓటు వేసినవారు తమ పేరు పాత జాబితాలో ఉందని భావించి దరఖాస్తు చేయకుండా ఉండకూడదు.

**ఫారం-18తో ఏం సమర్పించాలి?**

దరఖాస్తుదారులు ఫారం-18తో పాటు తమ విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలి. డిగ్రీ లేదా డిప్లొమా సర్టిఫికెట్, సంబంధిత ప్రభుత్వ రికార్డు, రిజిస్టర్డ్ గ్రాడ్యుయేట్‌కు సంబంధించిన ధ్రువీకరణ, లేదా నిబంధనలకు అనుగుణంగా ధ్రువీకరించిన మార్కుల మెమో వంటి పత్రాలను సమర్పించే అవకాశం ఉంది.

**ఆన్‌లైన్.. ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తు**

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. తెలంగాణ సీఈఓ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అదేవిధంగా సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఇు=ూ), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ూఇు=ూ), డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద నేరుగా ఫారం-18 సమర్పించవచ్చు. పోస్టు ద్వారా కూడా సంబంధిత ఇు=ూకు దరఖాస్తు పంపవచ్చు.




**రెండు నియోజకవర్గాలపై ఫోకస్:**

2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితా ఈ ప్రక్రియ ద్వారా సిద్ధం కానుంది.

1. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం
2. వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం

ఓటర్ల జాబితా తుది రూపం పొందిన తర్వాత ఈ రెండు స్థానాలకు ఎన్నికల నిర్వహణకు అవసరమైన తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది. అయితే తుది ఎన్నికల షెడ్యూల్‌ను ఈ ఓటర్ల జాబితా ప్రక్రియతో కలిపి చూడకూడదు; ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ప్రకటిస్తుంది.

**పట్టభద్రులు ఏం చేయాలి?**

అర్హత ఉన్న పట్టభద్రులు ముందుగానే తమ విద్యార్హత పత్రాలను సిద్ధం చేసుకోవడం, ఫారం-18ను సరిగ్గా పూర్తి చేయడం, నిర్ణీత గడువులో దరఖాస్తు సమర్పించడం కీలకం. దరఖాస్తు చేసిన తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు ఉందో లేదో పరిశీలించాలి. పేరు లేకపోతే లేదా వివరాల్లో తప్పులుంటే నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్ లేదా అభ్యంతరం దాఖలు చేసే అవకాశం ఉంటుంది. డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించడంతో ఈ దశ పూర్తవుతుంది. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన పట్టభద్రులు ఈసారి ప్రత్యేకంగా రీ-ఎన్‌రోల్‌మెంట్ అవసరాన్ని గమనించాల్సి ఉంటుంది.

# సర్వే వాయిదా

- వక్ఫ్‌బోర్డు భూ సర్వేపై సర్వత్రా ఉత్కంఠ
- సర్వేకి ససేమిరా అంటున్న భూ యజమానులు, స్థానికులు



**పీపుల్స్‌డైరీ-వరంగల్ ప్రతినిధి :** ఖిల్లా వరంగల్ మండల పరిధి ఉర్సు ప్రాంతంలో సర్వే నంబర్ 273, 274, 275, 276లో గల వక్ఫ్ బోర్డు కు సంబంధించిన భూమిని అక్రమార్కులు ఆక్రమించారని, అది పట్టా భూమి కాదని వక్ఫ్ బోర్డుకు సంబంధించిందని అధికారులు గెజిట్ ఉండగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందుకు రెవెన్యూ, వక్ఫ్ బోర్డు, సర్వే అండ్ లాండ్ రికార్డ్ విభాగం అధికారుల తో 7 ఎకరాల 5 గుంటల భూమి సర్వే నిర్వహించటానికి వచ్చిన అధికారులను అడ్డుపడి విధులకు ఆటంకం కలిగిస్తూ దుర్భాషలాడుతూ వెనుతిరిగేలా చేశారని అధికారులు వాపోయారు. గతంలో ఎప్పుడో పట్టా రిజిస్ట్రేషన్ చేశామని ప్రస్తుతం అధికారులు ఇబ్బందులకు గురి చేస్తూ సర్వే అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని భూ బాధితులు.... మరోవైపు అధికారులకు నడుమ గొడవ సద్దు మనగక వెనుతిరగటం అధికారుల వంతు అయింది. సదరు భూమిలో గృహాలు నిర్మించుకున్న వారికి నోటీసులు సైతం అందించామని సర్వే నిర్వహించటానికి సహకరించాలని కోరామని అధికారులు తెలపటం కొసమెరుపు

**అసలు యజమానులు ఎక్కడ**

అధికారులు సర్వే నిర్వహించటానికి ఇంటి, స్థల యజమానులకు నోటీసులు జారీ చేయటం అందుకు సహకరిస్తామని తెలిపిన వారు ఒక్కరు కూడా సర్వే కి రాకపోవటం తో అధికారులు ఆశ్చర్యానికి గురికావాల్సి వచ్చింది. ప్రశ్నించిన అధికారులను సైతం భయభ్రాంతులకు గురి చేసేలా చేయటంతో అధికారులు వెనుతిరగటం జరిగింది. సర్వే అండ్ లాండ్ రికార్డ్ విభాగ అధికారులు చుట్టు పక్కన వారికి పూర్తిగా నోటీసులు అందించాకే సర్వే నిర్వహిస్తామనటంతో గొడవ సద్దు మనిగింది. అక్కడున్న యజమానులు కాకుండా ఇతరులు కల్పించుకుని గొడవకు దారితీసేలా ప్రోత్సహిస్తున్నారంటూ అధికారులు తిరిగి వెళ్ళటంతో గొడవ సద్దు మనిగింది.

# కేసీఆర్‌కు మొదటి నుంచే భూములున్నాయి...

- నేను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించా..
- కేసీఆర్, రేవంత్ ఆస్తులపై విచారణకు సిద్ధమా...
- సీఎం వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్...



**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** గోడల మీద పెయింట్ వేసుకునే నీ సంగతి నాకు తెలియదా.. కొండారెడ్డిపల్లి పోయి అడిగితే మీ బతుకు మొత్తం బయటపడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. కేసీఆర్‌కు 1000 ఫాం హౌస్ వద్ద ఎకరాలు ఉందని ఒకసారి, నేడు 67 ఎకరాలని మరోసారి సీఎం చెప్పిన అబద్ధాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్‌లో 150 బెడ్ రూంలు ఉన్నాయని.. బంగారు బాత్రూంలు ఉన్నాయని చేసిన చిల్లర వ్యాఖ్యల్లో ఎంత నిజం ఉందో.. నిన్న రేవంత్ చేసిన ఆరోపణల్లో కూడా అంతే నిజం ఉందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయని మభ్యపెట్టే దాంట్లో ఎంత నిజం ఉందో, రేవంత్ రెడ్డి నిన్న మాట్లాడిన మాటల్లో కూడా అంతే నిజముందని ఎద్దేవా చేశారు.

**కేసీఆర్ ఇల్లు రెండు ఎకరాల్లో ఉండేది**

కేసీఆర్ పుట్టినప్పుడే ఆయన ఇల్లు రెండు ఎకరాల్లో ఉండేది. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల భూమి ఉండేది. చింతమడకలో ఉన్న రెండెకరాల ఇంటిని కూడా ప్రభుత్వ పాఠశాలకు కేసీఆర్ రాసిచ్చారని గుర్తు చేశారు. గోడల మీద పెయింట్ వేసుకునే నీకు జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ ఉండొచ్చు కానీ.. కేసీఆర్‌కు వ్యవసాయం చేసుకోవడానికి భూమి ఉండొద్దా అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు మొదటినుండే వందల ఎకరాలు ఉన్నాయి. కేసీఆర్ దొర అంటావా, లేక ఈ మధ్య సంపాదించు కున్నాడు అంటావా? ఏదో ఒకటి ఫిక్స్ అవ్వు రేవంత్ రెడ్డి అని సూచించారు. నేను అమెరికాలో ఆరున్నర సంవత్సరాలు ఉద్యోగం చేసి సంపాదించుకున్నాను. నువ్వు ఏమీ చేసి సంపాదించావు రేవంత్ రెడ్డి? అని నిలదీశారు.

రేవంత్ రెడ్డి 7 ఏండ్లు డిగ్రీ చదివిండు అని ఎద్దేవా చేశారు. కొండల్ రావు అని కూకట్‌పల్లిలో ఒక పెద్దాయన ఉంటే ఆయన ఆస్తులు కూడా మా దాంట్లో రేవంత్ రెడ్డి వేసేశాడు. ఆయనకి మాకు చుట్టరికం కూడా లేదు.. కేవలం వెలమ కులం అంతే. కేసీఆర్ అక్కాచెల్లెలు, అన్నతమ్ముళ్ల సంతానం 300 మంది ఉంటారు. వాళ్ల ఆస్తులు కూడా మా ఖాతాలో కలిపెయ్. సంతోష్ రావుకి మాకు చుట్టరికం ఉంటే ఆయన ఆస్తులు కూడా కేసీఆర్ ఖాతాలో వేస్తావా? నీ అన్నతమ్ముళ్ల వాళ్ల పిల్లల ఆస్తులు నీ ఖాతాలో వేస్తే ఎలా ఉంటుంది? అని నిలదీశారు. నవీన్ రావుకి, కొండల్ రావుకి మాకు ఏం సంబంధం? నీకు బుద్ధి జ్ఞానం ఉందా అని ప్రశ్నించారు.

# అదిగో... ఇదిగో...

(మొదటి పేజీ తరువాయి)


ప్రక్షాళన చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముహూర్తంపై అనిశ్చితి ఉన్నప్పటికీ, కేబినెట్లో మార్పులు జరగడం మాత్రం ఖాయమనే కథనాలు వెలువడుతున్నాయి. దీర్ఘకాలిక వ్యూహం కంటే తక్షణ రాజకీయ ఎత్తుగడల పరంగా చూస్తే, ఈ మంత్రివర్గ మార్పులను ప్రధానంగా మూడు అంశాలు నిర్దేశించనున్నట్లు అది చెబుతోంది. ఇందులో ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టేందుకు ఒక కొత్త, ఊహించని వ్యక్తిని తీసుకురావడం, బీజేపీ, ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో ప్రాతినిధ్యాన్ని పెంచేలా రాజకీయ వైవిధ్యాన్ని కల్పించడం, అలాగే పలువురు మంత్రులు నిర్వహిస్తున్న అదనపు బాధ్యతల భారాన్ని తగ్గించడం ఉన్నాయి.

కేంద్ర మంత్రివర్గ సభ్యుల పనితీరుపై సమగ్రమైన, 360-డిగ్రీల సమీక్షను చేపట్టాలని ప్రధాన మంత్రి కార్యాలయం తాజాగా నిర్ణయం తీసుకుంది. జెన్ జీ నిరసనల నేపథ్యంలో, పరిస్థితులను మార్చాలనే ఒత్తిడి అధికార పార్టీలోనూ, అలాగే ఆర్ఎస్ఎస్ నుంచీ ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కేబినెట్లో ఉన్న 10 ఖాళీల్లో కొత్తవారిని తీసుకునే అవకాశం ఉంది. అలాగే ఆర్థిక శాఖ మంత్రిగా ఓ సివిల్ సర్వెంట్‌ను లేదా టెక్నోక్రాట్‌ను నియమించవచ్చని అంచనా. వారు కచ్చితంగా రాజకీయాలకు అతీతమైన వారే ఉంటారని తెలుస్తోంది. అలాగే ప్రస్తుత కేబినెట్ మంత్రుల్లో చాలా మంది ఒకటి కంటే ఎక్కువ శాఖల్ని నిర్వహిస్తున్నారనే ఆందోళన పెరుగుతోంది. దీంతో వారికి వాటి నుంచి విముక్తి కల్పించడం కేబినెట్ ప్రక్షాళన ఉద్దేశాల్లో ఒకటిగా ఉంది.

# ఏసీబీకి పట్టుబడ్డ సీఐ,ఎస్ఐ

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ట్రాప్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎస్సై జ్ఞానేందర్‌రెడ్డి.. రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పోలీసులపై ఫిర్యాదు చేసిన బాధితుడి నుంచి సీఐ, ఎస్సై భారీగా డబ్బులు డిమాండ్ చేసినట్లు ఏసీబీకి సమాచారం అందింది. ఒక కేసులో స్టేషన్ బెయిల్ విషయంలో సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు.. బాధితుడి నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత రూ.5 లక్షలు ఎస్సై జ్ఞానేందర్ రెడ్డి ద్వారా తీసుకునేలా వ్యవహారం జరిగినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం.



ఈ సమాచారంతో డీఎస్పీ మజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. కీసర చెరువు వద్ద గణేశ్ నిమజ్జనం డ్యూటీలో ఉన్న ఎస్సై జ్ఞానేందర్‌రెడ్డి వద్ద నుంచి రూ.5 లక్షలు తీసుకుంటుండగా పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు రావడాన్ని గమనించిన ఎస్సై జ్ఞానేందర్ రెడ్డి అక్కడి నుంచి పరుగులు తీసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం.

# తగ్గేదేలే...

(మొదటి పేజీ తరువాయి)

గతంలో పలుమార్లు చెప్పినట్లుగానే, తమ 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను నిర్ధారించడానికి భారత్ గట్టిగా కట్టుబడి ఉంది. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా, వివిధ వనరుల ద్వారా చమురును సేకరిస్తూ ఈ కట్టుబాటును కొనసాగిస్తుంది" అని తెలిపింది.

"గత కొన్ని నెలలుగా అమెరికా ప్రతినిధులతో ఉన్నత స్థాయిలో ఈ అంశంపై చర్చలు జరిగాయి.. దీనివల్ల రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనే కాకుండా, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై పడే సంభావ్య ప్రభావాలను భారత పక్షం చాలా స్పష్టంగా వివరించింది" అని ప్రకటనలో పేర్కొంది. తమ వర్తక, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి న్యూఢిల్లీ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

"ఈ పరిణామాల వల్ల కలిగే ప్రభావాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం దేశీయ వర్తక, పారిశ్రామిక సంస్థలతో కలిసి పనిచేస్తుంది" అని పేర్కొంది. అమెరికా ప్రతినిధుల సభలో 'లిండ్సే ఓ గ్రాహం బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. రష్యా ఇంధనాన్ని ఎక్కువగా కొనుగోలు చేసే భారత్ వంటి దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారాన్ని ఈ చట్టం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇస్తుంది.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత దిగుమతులపై 100 శాతం వరకు సుంకాలు విధించడానికి అమెరికాకు ఈ కొత్త చట్టం మార్గాన్ని సుగమం చేస్తుంది. రష్యా ముడి చమురును అత్యధికంగా కొనుగోలు చేసే దేశాల్లో భారత్, చైనాలు ప్రధానమైనవి. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తోన్న రష్యాకు లభించే ఇంధన ఆదాయాన్ని అడ్డుకోవడానికి, ఆ దేశానికి మద్దతుగా నిలుస్తున్న ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఈ సుంకాల నిబంధనను తీసుకువచ్చారు.

రష్యా నుంచి చమురు లేదా సహజ వాయువును అత్యధికంగా దిగుమతి చేసుకునే మొదటి ఐదు దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించాలని ఈ చట్టం అధ్యక్షుడిని ఆదేశిస్తుంది. అయితే, రష్యా సహజ వాయువు ఎగుమతుల్లో 15 శాతం కంటే తక్కువగా దిగుమతి చేసుకుంటూ, ఆ కొనుగోళ్లను తగ్గించుకోవడానికి గణనీయమైన చర్యలు తీసుకున్న దేశాలకు మాత్రం ఇందులో మినహాయింపు ఉంటుంది.

# హసన్‌పర్తిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి వేడుకలు



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు, తాజా మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులకు నివాళులర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని గురుమూర్తి శివకుమార్ పేర్కొన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. యువత, విద్యార్థులు తెలంగాణ చరిత్రను తెలుసుకుని, అమరవీ-రుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా శిల్పులు, కార్మికులు, చేతివృత్తిదారులు, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న కర్మయోగుల సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారుపెల్లి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు పెద్ది మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, నాయకులు గంట సత్యం, చేకిలం రాజేశ్వర రావు, దాసరి రాజు, చల్లగొండ ప్రభాకర్‌రెడ్డి, గుర్రాల చంద్రమౌళి, జీల సురేష్ యాదవ్, పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ నాగరాజు, మట్టెడ సుమన్, రామ్‌శెట్టి రమేష్, ఆలేటి అశోక్, డాక్టర్ శేఖర్, ఇమ్మడి కరుణాకర్, కందుకూరి శ్రీకాంత్, పబ్బు ఉమాదేవి, గోడిశాల లలిత, మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి శంకర్, కోయిడ రాజు, దాది మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# మట్టి గణనాథుడినే పూజించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- **రసాయనాలు, ఇనుప తీగలు, మేకులతో తయారైన విగ్రహాలను నియంత్రించాలి.. ప్రతి గ్రామానికి మట్టి గణపతి విగ్రహం, మండపం ఏర్పాటు చేయాలి: రైతు సంఘం నాయకులు గుగులోతు తేజ నాయక్**



**సింగరేణి, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రసాయనాలు, ఇనుప సువ్వలు, మేకులు, తీగలు తదితర పదార్థాలతో తయారు చేసే గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రభుత్వం నియంత్రించి, మట్టి గణనాథుడినే పూజించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు గుగులోతు తేజ నాయక్ కోరారు. బతుకమ్మ పండుగకు ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ తరహాలోనే గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరిపించాలి బతుకమ్మ పండుగకు ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ తరహాలోనే గణేష్ నవరాత్రి ఉత్సవాలుకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రతి గ్రామానికి ఒక మట్టి గణపతి విగ్రహాన్ని అందించాలని సూచించారు. గ్రామ ప్రజలంతా కలిసి ఉత్సవాలు ఒకే చోట సందడి వాతావరణం లో నిర్వహించుకునేందుకు అనువైన స్థలాన్ని కేటాయించి, అక్కడ స్టేజి, మండపం వంటి సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానిది, ప్రజలది రసాయనాలు, తీగలు, మేకులు, పీచు పదార్థాలతో తయారైన విగ్రహాలను చెరువులు, వాగులు, నదులు వంటి జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి నాణ్యతపై ప్రభావం పడి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని తేజ నాయక్ పేర్కొన్నారు. నిమజ్జనం అనంతరం కరిగిపోని ఇనుప తీగలు, మేకులు నీటిలో మిగిలిపోవడంతో పశువులు, పక్షులు, జలచరాలు ఆ నీటిని సేవించే ప్రతి ప్రాణి ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. చెరువుల్లో చేపలు పట్టే మత్స్యకారులు, గ్రామస్తులు కూడా ఇనుప వస్తువుల కారణంగా చేపలు పట్టే క్రమంలో ప్రమాదాల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా పూర్తిగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగిస్తే నిమజ్జనం అనంతరం మట్టి నీటిలో కలిసిపోయి పర్యావరణానికి హాని కలిగించే అవకాశం ఉండదని తెలిపారు.

### పూర్వ సంప్రదాయాలను ప్రోత్సహించాలి

పూర్వకాలంలో విఘ్నేశ్వరుడిని ప్రకృతి అనుకూలమైన సంప్రదాయ పద్ధతుల్లో భక్తిశ్రద్ధలతో పూజించేవారని తేజ నాయక్ గుర్తుచేశారు. అప్పట్లో నైవేద్యాల కొరకు గాజాలలో నిండుకుండ ధాన్యం తో పాయస, పరమాన్నాలు, పులిహోరలు వండి గణనాథునికి సమర్పించే వారిని అన్నారు. స్థానికంగా లభించే ధాన్యాలు, అరటి ఆకులు, మోదుగ ఆకులు వంటి సహజ వనరులను వినియోగించేవారని తెలిపారు. మండపాల ఏర్పాటుకు అడవుల నుంచి ఆకులు, పుల్లలు, ఎండు కట్టెలు సేకరించడం ద్వారా గిరిజనులకు జీవనోపాధి కూడా లభించేదన్నారు.

### ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగం

మారుతున్న కాలంలో ప్లాస్టిక్‌తో పాటు పర్యావరణానికి హాని కలిగించే వివిధ వస్తువుల వినియోగం పెరిగిపోతోందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వినియోగం తగ్గకపోవడంపై ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

### నిమజ్జనంలో భక్తి భావం కొనసాగాలి

యువతలో భక్తి భావం పెరగడం స్వాగతించదగిన విషయమని, అయితే గణేష్ నవరాత్రుల అనంతరం నిమజ్జనం సమయంలో కొందరు మద్యం సేవించి, అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయడం, భారీగా బాణసంచా, టపాసులు పేల్చడం, వాయు కాలుష్యం చేయడం, అనుచితంగా ప్రవర్తించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తేజ నాయక్ సూచించారు. తొమ్మిది, పదకొండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజించిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అదే భక్తి భావంతో, ప్రశాంతంగా, పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం, ప్రజలు, యువత సమన్వయంతో పర్యావరణహిత గణేష్ ఉత్సవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని రైతు సంఘం నాయకులు గుగులోతు తేజ నాయక్ కోరారు.

# సెప్టెంబర్ 17ను 'విద్రోహ దినం'గా పాటించాలి

- **సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివ నాయక్ పిలుపు**




**సింగరేణి,(కారేపల్లి) సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ):** సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజలకు జరిగిన విద్రోహంగా భావించి 'విద్రోహ దినం'గా పాటించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివ నాయక్ పిలుపునిచ్చారు. 1948 సెప్టెంబర్ 17న జరిగిన పరిణామాన్ని విలీనం లేదా విమోచనంగా కాకుండా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాధించిన ఫలితాలను అణచివేసిన ఘటనగా తమ పార్టీ భావిస్తుందని తెలిపారు. పార్టీ వైఖరి ప్రకారం.. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం కేవలం మతపరమైన ఘర్షణ కాదని, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన సాయుధ పోరాటమని శివ నాయక్ పేర్కొన్నారు. 1948లో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం లొంగిపోయినప్పటికీ, పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టులు, రైతులపై కూడా అణచివేత కొనసాగిందని పార్టీ విమర్శిస్తోందన్నారు. నిజాంను రాజ్ ప్రముఖ్‌గా నియమించి గౌరవించగా, సాయుధ పోరాటంలో పాల్గొన్నవారిని జైళ్లలో నిర్బంధించి, పలువురి ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన ఆరోపించారు. సెప్టెంబర్ 17ను 'విమోచన దినం'గా పేర్కొంటూ చరిత్రకు మతపరమైన రంగులు అద్దడం సరైంది కాదని శివ నాయక్ అన్నారు. బీజేపీ తదితర పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ విమర్శిస్తోందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వెనుక ఉన్న భూస్వామ్య వ్యతిరేక, ప్రజాస్వామ్య ఆకాంక్షలను విస్మరించరాదని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17 తర్వాత కూడా తెలంగాణ ప్రజల సమస్యలు, ఆకాంక్షలు పూర్తిగా పరిష్కారం కాలేదని, అందుకే కమ్యూనిస్టుల సాయుధ పోరాటం 1951 అక్టోబర్ వరకు కొనసాగిందని శివ నాయక్ గుర్తుచేశారు. నాటి సైనిక చర్యతో తెలంగాణ సాయుధ పోరాటంలోని విప్లవాత్మక ఆకాంక్షలు అణచివేయబడ్డాయన్నది తమ పార్టీ ప్రధాన రాజకీయ వైఖరి అని తెలిపారు. సెప్టెంబర్ 17ను అధికారిక ఉత్సవంగా కాకుండా 'విద్రోహ దినం'గా పాటిస్తూ, తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహనీయుల ఆశయాలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే జీఎస్సార్..



**భూపాలపల్లి : సెప్టెంబర్ 17 పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విమోచనం కోసం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి మహనీయులతో పాటు ఎందరో అమరవీరులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలు తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయాలు, త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి అన్ని రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే జీఎస్సార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి ప్రభుత్వం అండ

### రూ.5 లక్షల ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. 2వ డివిజన్ గుండ్లసింగారానికి చెందిన చల్లూరి రాజేందర్ వైద్య చికిత్స కోసం రూ.5 లక్షల విలువైన ఎల్‌ఓసీ చెక్కును గురువారం సుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో పేదలకు మెరుగైన వైద్యం అందకుండా ఉండకూడదనే ఉద్దేశంతో అర్హులకు ఎల్‌ఓసీల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. చికిత్సకు ఆర్థిక సాయం అందించినందుకు రాజేందర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్షుడు పుట్ట తిరుపతి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ గడిపి జీవన్, వంగపహాడ్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనిల్‌రెడ్డి, సీనియర్ నాయకులు దోమ కోర్నేల్, రుద్రారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు..

### కేక్ కట్ చేసి సెట్లు పంచిన బీజేపీ నేతలు..



**రేగొండ సెప్టెంబర్ 17 పీపుల్స్ డైరీ..** భారత దేశ రక్షకుడు, కర్మ యోగి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిసిధర్ రెడ్డి, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపేల్లి పాపయ్య హాజరై వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ.. భారత దేశ 140 కోట్ల ప్రజలే తన కుటుంబంగా భావించి సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో ప్రపంచంలో భారత్ నీ అన్ని రంగాల్లో అగ్రస్థాయికి తీసుకువెళ్ళడమే ధ్యేయంగా కొనసాగుతున్న కర్మ యోగి ప్రధాని నరేంద్ర మోదీ గారి 76 వ పుట్టిన రోజు వేడుక నిర్వహించడం జరిగింది. ఇలాగే దేశాన్ని ముందుకు నడుపుతూ 2047 దిశగా సాగే మీ ప్రయాణంలో దేశ ప్రజలు అడుగులు వేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికంటి రవి కిరణ్ , బిజెపి జిల్లా నాయకులు బండారి రవి, మోత్కుపల్లి బుచ్చిరెడ్డి, కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి, జాలిగాపు రాజయ్య, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి ఎస్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు సర్వ కుమారస్వామి, ఎల్లావుల రాజు,బి జే వై యం జిల్లా నాయకులు మాత శంకర్, కౌడగానే రాకేష్, మండల నాయకులు సామల సంతోష్, మేకల సాంబ రెడ్డి, మేకల రవీందర్, దేశ్మి రాజు బూత్ అధ్యక్షులు చల్ల విక్రం, నిమ్మల రాజేశ్వరరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# శిల్పకళ, చేతివృత్తుల, నైపుణ్యాలకు విశ్వకర్మ లు ప్రతీక



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పీపుల్స్ డైరీ..** శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విశ్వకర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ విశ్వకర్మ కులసంఘాల ప్రతినిధులు తమ వర్గానికి సంబంధించిన సమస్యలు, జనాభా గణాంకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాబోయే జనగణనలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించు కోవాలని కోరారు. జిల్లా స్థాయిలో కుల వృత్తుల అభివృద్ధికి త్వరలో అవగాహన సదస్సులను నిర్వహించనున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విశ్వకర్మ వర్గాల్లోని కమ్మరి, కుమ్మరి, ఔసలి, వడ్లంగి, శిల్పి తదితర సంప్రదాయ వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని వారి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో భవనం, స్థలం, అవసరమైన పరికరాల ఏర్పాటుపై కలెక్టర్‌తో చర్చించి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ శిల్పకళ, చేతివృత్తులు, సంప్రదాయ నైపుణ్యాలకు విశ్వకర్మ ప్రతీకగా నిలుస్తారని తెలిపారు. విశ్వకర్మ మంచి ఆర్కిటెక్చర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్‌పర్సన్ అంబాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, కౌన్సిలర్లు విశ్వకర్మ కులసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధి వ్యాప్తి, నివారణపై అవగాహన పెంచుకోవాలి..

**రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం..**



**రేగొండ సెప్టెంబర్ 17 పీపుల్స్ డైరీ..** కుష్టు వ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని స్థానిక పీహెచసీ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో స్టేట్ లెప్రసి టీం తెలిపారు.కుష్టు వ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని స్థానిక పీహెచసీ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెయింట్ డైరెక్టర్ డా,జాన్ బాబు పాల్గొని మాట్లాడారు. వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు నిర్ధారణ పరీక్ష చేయించుకో వాలన్నారు. మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి తొందరగా నయం అవుతుందని సూచించారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీల్లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబరు 5వ తేదీ వరకు ఈ సర్వే జరుగుతుందన్నారు. స్పర్శ లేని కణాలు ఉన్న వారు వెంటనే వైద్యాధికారులకు సంప్రదించాలన్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూలనకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరు వైద్య సిబ్బందికి సహకరించి ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో (గ్రేటర్ లాన్సింగ్ తెలంగాణ కమ్యూనిటీ)డా, సుష్మా, డి పి ఎం ఓ శ్రీనివాస్ రెడ్డి,డి పి ఎం ఓ లుర్దమ్మ, ఏ పి యం ఓ అరుణ, డా,హేమా బిందు,ఆశలు , ఏ ఎన్ ఎం లు సిబ్బంది పాల్గొన్నారు..

# అంబేద్కర్‌పై అవాస్తవ ప్రచారాలను ఖండించాలి

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్.**




**భీమదేవరపల్లి జూలై 17 (పీపుల్స్ డైరీ ) :** దళిత,బహుజనుల ఆరాధ్యదైవం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై కొంతకాలంగా జరుగుతున్న అవాస్తవాలు, అవమానకర ప్రచారాలపై రిజర్వేషన్ల ద్వారా పదవులు పొందిన ప్రజాప్రతినిధులు మౌనం వహించడం అత్యంత బాధాకరమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.......రిజర్వేషన్ల ద్వారా ఎన్నికైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏకమై ముఖ్యమంత్రిని కలవాలని, అంబేద్కర్‌పై జరుగుతున్న ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఈ నెల 18న ఆవిష్కరిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్న 'కల్పిత కథానాయకుడు' పుస్తకంలోని అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి, చట్టవిరుద్ధమైన లేదా అవమానకరమైన విషయాలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలక పాత్రను ప్రశ్నిస్తున్న వారికి ప్రభుత్వం తగిన సమాధానం చెప్పాలని, ఆర్టికల్ 3 ఆధారంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా సాధ్యమైందని గుర్తుచేశారు.అంబేద్కర్ అవార్డు గ్రహీతలు, దళిత రత్నాలు, కళాకారులు, కవులు, మేధావులు, దళిత-బహుజన సంఘాలు ప్రజాస్వామ్య బద్ధంగా తమ నిరసనను తెలియజేసి రాజ్యాంగ నిర్మాత గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మాడుగుల సంపత్, ధర్మారం ఉపసర్పంచ్ కొత్తపల్లి వంశీ, వేముల జగదీష్, కొయ్యడ నగేష్, గొర్రె ప్రభాకర్, చెప్యాల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్**



**భీమదేవరపల్లి:సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ ) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండల బీజేపీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో ప్రధాని మోదీ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రాప్తించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా కొత్తకొండ, ముల్కనూర్ కేంద్రాలలో కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దూసుకుపోతూ ప్రపంచ స్థాయిలో తన ప్రతిష్టను బలోపేతం చేసుకుంటోందని కొనియాడారు. "సేవే లక్ష్యం – – ప్రజలే కుటుంబం" అనే స్ఫూర్తితోనే ప్రధాని జన్మదిన వేడుకలను ప్రజా సేవా కార్యక్రమాలతో ముడిపెట్టి నిర్వహిస్తున్నామని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులోనూ బీజేపీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్, రసూల్ పల్లె సర్పంచ్ బోయిన మహేష్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, గండు సారయ్య, ముంజల నారాయణ, ప్రధాన కార్యదర్శులు పయ్యావుల రాజు, దొంగల రాణా ప్రతాప్, మహిళా మోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని గణేష్ మండపాలకు జియో ట్యాగింగ్ అనుసంధానం

- **సి.సి కెమెరాల నిఘాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ నిమజ్జనానికి పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లుచేశాము: పోలీస్ కమీషనర్ వెల్లడి**



**నిజామాబాద్, సెప్టెంబర్,17 (పీపుల్స్ డైరీ) :** పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ మండపాల పై పోలీసుల నిఘా వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., తెలియజేశారు. గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమ-యిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలతో పాటు వాటి పరిసరా ప్రాంతాల్లోను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కార్యచరణ ప్రణాళికతో పోలీస్ కమీషనరేటు పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ తెలియజేశారు. నిజామాబాద్ కమీషనరేటు పరిధి లో మొత్తం 5681 గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధి లో 2545 విగ్రహాలు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో 1959 విగ్రహాలు, బోధన్ డివిజన్ పరిధిలో 1177 విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు భద్రత కల్పించడం కోసం వ్యూహాత్మకమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

**ఆన్ లైన్ ద్వారా గణేష్ మండపాల రిజిస్ట్రేషన్**

ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా విగ్రహాల ఏర్పాటుకు అవసరమయిన పోలీస్ అనుమతుల కై గణేష్ నవరాత్రి నిర్వహాకులు సంబంధిత పోలీస్ స్టేషన్ వెళ్లకుండా ఆన్లైన్ విధానం ద్వారా ధరఖాస్తు చేసుకున్న గణేష్ నవరాత్రి నిర్వహాకుల కు విగ్రహా ఏర్పాటుకు స్థానిక పోలీసులు అనుమతులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

**ప్రతి గణేష్ విగ్రహాన్ని జియో ట్యాగింగ్ కు అనుసంధానం**

పోలీసులు గణేష్ మండపాలకు కల్పించడంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో ఏర్పాటు చేసిన ప్రతి గణేష్ విగ్రహాన్ని జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో సెక్టార్ ల వారి పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది తమ సెక్టార్ పరిధిలోని గణేష్ నవరాత్రులు నిర్వహించే గణపతి మండపాలను క్షేత్ర స్థాయిలో నందర్శించి వారి వద్దనున్న ట్యాబ్ ల ద్వారా సంబంధిత గణేష్ మండపాల చిత్రాలను తీసుకోవడంతో పాటు మండపాల నిర్వహాకులకు నంబందించి పూర్తి నమాచారాన్ని సేకరించి పోలీస్ వెబ్ ఆప్లికేషన్ ద్వారా క్షేత్ర స్థాయిలో జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో మొత్తం 5681 గణేష్ విగ్రహాలను జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయడం జరిగింది. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో 2545 , ఆర్మూర్ డివిజన్ పరిదిలో 1959, బోధన్ డివిజన్ పరిధిలో 1177 విగ్రహాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ జియో ట్యాగింగ్ చేయడం ద్వారా పోలీస్ స్టేషనుల వారిగా స్టేషన్ అధికారులు , సిబ్బందికి విగ్రహాల సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో వుండటంతో పాటు గణేష్ మండపాల వద్ద ఏదైనా నమస్య తలెత్తినప్పుడు సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు త్వరితగతిన చేరుకునేందుకు అవసరమైన మార్గాలను గుర్తించడం నులభం అవుతుంది.

**24 గంటలు బ్లూకోర్ట్స్ సిబ్బంది పర్యవేక్షణ**

ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు కల్పిస్తున్న భద్రతలో భాగంగా సెక్టార్ వారిగా విధులు నిర్వహించే బ్లూ కోర్ట్ మరియు పెట్రో కార్ సిబ్బంది ప్రతిరోజు మూడు షిఫ్టుల వారిగా మూడు పర్యాయాలు మండపాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధ్యాయం చేస్తూ భద్రత విషయంలో నిర్వాహకులకు సూచనలు చేస్తూ మండపాల వారిగా జారీ చేసినా పాయింట్ బుక్కు లో సెక్టార్ పోలీసు సిబ్బంది సంతకము చేయడం జరుగుతుంది.

**నిమజ్జనానికి సి.సి కెమెరాల ఏర్పాట్లు**

నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలలో సి.సి కెమోరాల ఏర్పాటు చేయడం జరిగింది. నిజామాబాద్ లో ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్ లో దాదాపు 100 సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కెమెరాలు ఐ.పి టెక్నాలజీ తో రూపోందించడం జరిగింది. ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగింది. ఈ సి.సి టివిలు 24 X 7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటుంది.

# అమరుల త్యాగాలు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకం

- **కలెక్టరేట్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**

**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పీపుల్స్ డైరీ..** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఐడీఓసీ ఆవరణలో గురువారం నిర్వహించిన వేడుకల్లో బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ పాల్గొన్నారు. ఐడిఓసి కార్యాలయానికి చేరుకున్న చైర్మన్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.





**బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన, చారిత్రాత్మకమైన రోజన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో ప్రజా పాలనకు మార్గం సుగమమైందన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తుర్రేబాజ్ ఖాన్, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, కాళోజీ నారాయణరావు తదితరుల పోరాటాలు, త్యాగాలు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభ, గ్రంథాలయ ఉద్యమం, స్వామి రామానంద తీర్థ తదితరుల కృషి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు ప్రజల సంక్షేమమే లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి కడుపునిండా తిండి, నాణ్యమైన విద్య, సొంత ఇల్లు అందించాల్సిన భాద్యత ఉందని అన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. జిల్లాలో 29,683 మంది రైతులకు రూ.299.35 కోట్ల రు-ణమాఫీ, రైతుభరోసా కింద 1,27,151 మంది రైతులకు రూ.145 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. 21,806 మంది రైతుల నుంచి 12.58 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.298.21 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. 1,123 వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతకు ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ద్వారా ప్రాధాన్యం ఇస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో జిల్లాలో మహిళలకు రూ.120.03 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు. 68,373 మంది లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేసి రూ.6.55 కోట్ల సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. ధరణి లోపాలను సరిదిద్దేందుకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేశామని, రీ-సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 22-ఏ నిషేధిత జాబితాలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు భూధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో 1,39,682 స్మార్ట్ రేషన్ కార్డులు, 17,301 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెలా 3.96 లక్షల మందికి 2,564 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 28,298 కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేస్తున్నామని ఇందుకోసం రూ.50.86 కోట్ల సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో మంజూరైన 4,586 ఇందిరమ్మ ఇళ్లలో 1,098 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారం భమైందని తెలిపారు. తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛ తా హీ సేవా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు**



**అక్కన్నపేట, సెప్టెంబర్ 17, ( పీపుల్స్ డైరీ) :** అక్కన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను కలిపి అక్కన్నపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం, స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మ-రువలేనివని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.దేశ సేవకు అంకితమైన మోదీ కి సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, దేశానికి మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు మేడవేన స్వరూప, జిల్లా కో ఆపరేటివ్ సెల్ వేణు గోపాల్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణాకంటి నరేష్, ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సందేవెన కుమార్,మాజీ మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరచారీ నాయకులు, తీగల శ్రీనివాస్, మండల కార్యదర్శులు, రైనా నాయక్, వేముల ప్రసాద్, తీగుల చంద్రం చందు పట్ల నాగరాజు,వివిధ మోర్చాల మండల అధ్యక్షులు సలేంద్ర తిరుపతి, గంగుల కుమార్, గిరిమల్ల రాజు, మాలోత్ రాజు, కుంట స్వప్న రెడ్డి, వివిధ బూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రజినీకాంత్, ఆవుల కుమార్,రాజ్ కుమార్, తిరుపతి,జిల్లా కనుకయ్య, దార్ణ రాజు, కొలకాని వెంకటేష్, సాయిలు, లింగ రెడ్డి,విష్ణు, నగేష్, బైరి రాకేష్, వేముగంటి తేజ, సాగర్, వినోద్, శ్రీనివాస్, రైకుంట తిరుపతి, జనగామ సాగర్, గంపల మధు, జంగపల్లి శివ, చంటి, మాజీ సర్పంచ్ రవి నాయక్, సంజీవ్ రెడ్డి, అంగోత్ రాకేష్, భూక్యా రాజేష్, మాలోత్ రాకేష్,బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కళతప్పుతున్న పల్లె...పరుగుల జీవితంలో పల్లె పరాయి!

- మనుషుల మధ్య మమతలు మాయమయ్యాయా..?
- డీజే మోతల్లో అసలైన పల్లె సవ్వడి కనుమరుగు
- మసకబారుతున్న బంధాలు..!
- కరువవుతున్న పక్కింటి పలకరింలు
- సెల్‌ఫోన్ చేతిలో.. మనిషి మాత్రం మనిషికి దూరం
- పండుగల సందడిలో తగ్గుతున్న ఆత్మీయతలు
- డబ్బు కోసం పరుగులు.. ప్రశాంతతకు దూరం
- పల్లె మట్టివాసన మరచిపోతున్న తరాలు
- ఆనాటి ఆప్యాయతలు మళ్లీ వచ్చేనా..?
- పిచ్చుకల సవ్వడి.. పిల్లల ఆటల సందడి ఇక జ్ఞాపకాలేనా..?
- పల్లెను వీడుతున్న మనిషి.. మూలాలకు దూరమవుతున్న జీవితం

**పీపుల్స్‌డైరీ - గణపురం:** ఒకప్పుడు పల్లె అంటేనే ప్రశాంతతకు, ఆప్యాయతలకు, అనురాగాలకు నిలయంగా ఉండేది. తెల్లవారుజామునే పిచ్చుకల కిలకిలరావాలతో నిద్రలేచే పల్లె.. సాయంత్రం వేళ ఇంటి ముందర కూర్చొని కబుర్లు చెప్పుకునే మనుషులు.. పిల్లల ఆటల సందడి.. పొలాల నుంచి తిరిగొచ్చే రైతుల పలకరింపులు.. పండుగలు, పబ్బాలు వస్తే ఊరంతా ఒక్కటై జరుపుకునే ఆనాటి రోజులు ఇప్పుడు జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. కాలం మారింది.. మనిషి జీవన విధానం మారింది.. పల్లె రూపురేఖలూ మారుతున్నాయి. ఆధునికత పేరుతో పల్లె తన సహజత్వాన్ని కోల్పోతూ కలత చెందుతున్న పరిస్థితి కనిపిస్తోంది. నాడు ఇంటి వాకిట్లో కూర్చుంటే పక్కింటి మనిషి పలకరింపు వినిపించేది. ఎవరి ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా ఊరంతా తమ ఇంటి వేడుకగా భావించేవారు. ఎవరికైనా కష్టం వస్తే కులం, మతం, ఆస్తి, అంతస్తు అనే తేడా లేకుండా అందరూ అండగా నిలిచేవారు. ఒకరి ఇంట్లో వంట వాసన వస్తే పక్కింటి పిల్లలు సైతం ఆత్మీయంగా వెళ్లేవారు. సాయంత్రం వేళ పెద్దలు చెట్ల కింద కూర్చొని ఊరి విషయాలు మాట్లాడుకుంటే.. పిల్లలు పక్కనే ఆడుకుంటూ కనిపించేవారు. ఇప్పుడు ఆ దృశ్యాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. చేతిలో సెల్‌ఫోన్.. కళ్లముందు టీవీ.. చెవుల్లో హెడ్‌ఫోన్లు.. ఇలా మనిషి తన చుట్టూ ఉన్న మనుషులకే దూరమవుతున్నాడు. పల్లెల్లో ఒకప్పుడు వినిపించిన పిచ్చుకల సవ్వడి ఇప్పుడు అరుదైపోతోంది. ఇళ్ల పైకప్పులు, గోడల సందులు, చెట్ల కొమ్మల్లో గూళు కట్టుకునే పిచ్చుకలు కనిపించకపోవడం పల్లె సహజ వాతావరణంలో వచ్చిన మార్పులకు అద్దం పడుతోంది. ఉదయం పూట పక్షుల కిలకిలరావాలతో మొదలయ్యే రోజు.. ఇప్పుడు వాహనాల శబ్దాలు, యంత్రాల మోతలు, డీజే సౌండ్లతో మొదలవుతోంది. పండుగలు, ఉత్సవాల పేరుతో వచ్చే డీజే శబ్దాలు చెవులు దద్దరిల్లేలా మారుతున్నాయి. ఆనాటి పల్లె సహజమైన సవ్వడి ఎక్కడ..? నేటి కృత్రిమ శబ్దాలు ఎక్కడ..? అని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఉపాధి, ఉద్యోగం, చదువు కోసం యువత పల్లెలను వీడి పట్టణాల బాట పడుతోంది. నిన్నటి వరకు యువతతో కళకళలాడిన పల్లె వీధులు నేడు వెలవెలబోతున్నాయి. ఉదయం లేచి పొలాలకు వెళ్లే రైతులు, పనులకు వెళ్లే కూలీలు, పాఠశాలలకు వెళ్లే పిల్లలు కనిపించినా.. యువతలో ఎక్కువమంది పట్టణాల్లోనే స్థిరపడుతున్నారు. పల్లెలో అవకాశాలు తగ్గడం.. పట్టణాల్లో ఉపాధి అవకాశాల కోసం పరుగులు తీయడం సాధారణమైపోయింది. దీంతో పల్లెతో ఉన్న అనుబంధం కూడా క్రమంగా తగ్గిపోతోంది. పరుగుల జీవితంలో మనిషికి సమయం లేకుండా పోయింది. ఒకప్పుడు గంటల తరబడి మాట్లాడుకునే మనుషులు ఇప్పుడు నిమిషం కూడా కూర్చొని మాట్లాడుకోలేని పరిస్థితి. ఒకే ఇంట్లో ఉన్నా ఒక్కొక్కరు ఒక్కో గదిలో ఫోన్ పట్టుకుని కాలం గడుపుతున్నారు. ఎదురుగా ఉన్న మనిషితో మాట్లాడటానికి బదులు దూరంగా ఉన్న వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడే పరిస్థితి వచ్చింది. మనుషుల మధ్య దూరం కిలోమీటర్లలో కాదు.. మనసుల్లో పెరుగుతోంది. పండుగలు వచ్చినప్పుడు ఇళ్ల ముందు ముగ్గులు వేసి, కొత్త బట్టలు ధరించి, బంధువులు, స్నేహితులు, పొరుగువారితో కలిసి ఆనందంగా గడిపిన రోజులు ఇప్పుడు తగ్గిపోయాయి. పల్లె పండుగల్లోనూ పట్టణ సంస్కృతి ప్రభావం పెరుగుతోంది. ఆత్మీయ పలకరింపుల స్థానంలో హడావుడి.. సంప్రదాయ ఆటల స్థానంలో ఆధునిక వినోదాలు.. సహజమైన పల్లె వాతావరణం స్థానంలో భారీ శబ్దాలు కనిపిస్తున్నాయి. మార్పు అవసరమే అయినా.. ఆ మార్పులో మన పల్లె సంస్కృతి, మనుషుల మధ్య అనుబంధం కనుమరుగుకాకూడదని పలువురు కోరుతున్నారు. ఒకప్పుడు పల్లె మనిషి దగ్గర డబ్బు తక్కువగా ఉన్నా మనసు పెద్దగా ఉండేది. ఇప్పుడు డబ్బు సంపాదన కోసం పరుగులు పెరిగినా.. మనసుకు ప్రశాంతత మాత్రం కరువవుతోంది. పక్కింటి మనిషి కష్టాన్ని పట్టించుకునే తీరిక లేదు. బంధువులను కలిసే సమయం లేదు. ప్రకృతిని ఆస్వాదించే అవకాశం లేదు. చివరకు తాను పుట్టి పెరిగిన పల్లెను తలుచుకునే సమయం కూడా లేని పరిస్థితి నెలకొంది. అయినా పల్లె మనిషి మనసులో మాత్రం ఆ జ్ఞాపకాలు ఇంకా పదిలంగానే ఉన్నాయి. పిచ్చుకల కిలకిలరావాలు.. చెట్ల నీడలో ముచ్చట్లు.. బంధువుల ఆప్యాయతలు.. పండుగల సందడి.. పిల్లల ఆటలు.. రైతుల పొలాల బాట.. ఇవన్నీ మళ్లీ రావాలని ప్రతి పల్లె మనిషి కోరుకుంటున్నాడు. ఆధునికతను ఆహ్వానిస్తూనే మానవ సంబంధాలను, పల్లె సంస్కృతిని, ప్రకృతి పరిరక్షణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు. మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా.. తన మూలాలను, తన పల్లెను మరచిపోకూడదని సూచిస్తున్నారు. కలతొప్పుతున్న నా పల్లెకు మళ్లీ ఆ పాత కళ వస్తుందా..? కరువవుతున్న పిచ్చుకల సవ్వడి మళ్లీ వినిపిస్తుందా..? మనుషుల మధ్య దూరమైన ఆప్యాయతలు మళ్లీ చిగురిస్తాయా..? చెవులు దద్దరిల్లే డీజే శబ్దాల స్థానంలో పల్లె ప్రకృతి సవ్వడులు మళ్లీ వినిపిస్తాయా..? పల్లెను విడిచి పట్టణాలకు పరుగులు తీస్తున్న మనిషి.. మళ్లీ తన ఊరి మట్టివాసనను ఆస్వాదించేందుకు తిరిగి వస్తాడా..? అన్న ప్రశ్నలు నేటి పల్లె జీవనాన్ని చూస్తున్న ప్రతి ఒక్కరి మనసులో మెదులుతున్నాయి.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి:సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకొండలో బూత్ అధ్యక్షుడు జనగామ కుమార్ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై, నిజాం అణచివేత పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్యానికి బాటలు వేసిన చారిత్రక రోజని నాయకులు కొనియాడారు. తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులు, రైతులు ఉద్యమకారుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని స్పష్టం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరచిపోలేని రోజు. ఈ చారిత్రక ప్రాధాన్యత కలిగిన రోజును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"గా నిర్వహించాలి. నాటి యోధుల పోరాట పటిమను ప్రజలందరికీ తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,స్థానిక సంస్థల్లో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిం చాలి. భావితరాలకు ఈ పోరాట చరిత్రను అందించడమే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్,సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ప్రధాన కార్యదర్శులు దొంగల రాణా ప్రతాప్, పయ్యావుల రాజు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు అంబీర్ కవిత, జిల్లా నాయకులు గండు సారయ్య, పొడేటి బిక్షపతి, ములుగు సంపత్, దొంగల వేణు, మండల ఉపాధ్యక్షులు మేకల రాజు, బొజ్జపురి పృథ్వీరాజ్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, నాగవెల్లి సంపత్, ముంజల నారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు గిరిబోయిన అరుణ, అనిల్, విడిమాల శ్రీనివాస్, చొప్పరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి అటవీ (ఏకోపార్క్) భూములపై సీఎం వ్యాఖ్యలు అవాస్తవం

- 106 ఎకరాలు కబ్జా చేసినట్టు నిరూపిస్తావా...?
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములు కబ్జా చేసేందుకే 22ఏ ను తీసుకువచ్చింది...
- వాస్తవాలను వక్రీకరించి సభను తప్పుదోవ పట్టించొద్దు..
- తన సొంత ఆదాయ వనరులు పెంచుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నాడు.
- దమ్ముంటే 106 ఎకరాల ఫారెస్ట్ భూమికబ్జాపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,



**భూపాలపల్లి : సెప్టెంబర్ 17 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి పట్టణంలోని 106 ఎకరాల అటవీ భూములపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభలో చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, మాట్లాడుతూ. భూపాలపల్లి పట్టణంలోని 106 ఎకరాల భూమిని ఆనాటి ప్రభుత్వం తనకు దారాదత్తం చేసిందని ముఖ్యమంత్రి పేర్కొనడం సత్యదూరమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూర్బన్ నిధులతో జయశంకర్ ఎకో పార్క్‌ను అభివృద్ధి చేశామని, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లలకు ఆట స్థలంగా ఉపయోగపడేలా తీర్చిదిద్దామని తెలిపారు. 106 ఎకరాల భూములకు సంబంధించిన పూర్వాపరాలను ముఖ్యమంత్రి తెలుసుకోవాలని సూచించారు. 1985లో మహమ్మద్ అబ్దుల్ కాసిం అనే వ్యక్తి వరంగల్ కోర్టులో కేసు వేశారని, అనంతరం న్యాయస్థానాల్లో జరిగిన విచారణల నేపథ్యంలో 2021లో ఈ భూమి ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూమి అని తీర్పు వెలువడిందని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీ నడుస్తున్న సమయంలో ఈ భూమిని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నించగా, అటవీ అధికారులతో మాట్లాడి అక్కడ వాహనాలను సీజ్ చేయించి కేసులు నమోదు చేయించడం జరిగింది. భూపాలపల్లి పట్టణ ప్రజల ప్రయోజనాల కోసం 2021లో అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ సహకారంతో, హైదరాబాద్ లోని అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, అనంతరం 2024లో సుప్రీంకోర్టు తీర్పుతో భూమి అటవీ భూమిగానే నిర్ధారణ అయిందని వివరించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగుళ్ళపల్లికి వచ్చిన సందర్భంగా తనపై ప్రశంసలు కురిపించారని, అనంతరం 2023 ఎన్నికల సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా భూపాలపల్లికీ వచ్చి 1,400 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేశారంటూ ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. ఆ ఆరోపణలపై ఇప్పటికే క్రిమినల్, పరువు నష్టం కేసులు దాఖలు చేశామని, కేసులు విచారణలో ఉన్నాయని తెలిపారు. తాజాగా 106 ఎకరాల భూమిపై చేసిన ఆరోపణల విషయంలోనూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 22ఏ భూముల అంశంపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాష్ట్రంలోని భూముల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని గండ్ర డిమాండ్ చేశారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపిస్తే భూముల వ్యవహారాల్లో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో ఉంటే స్వతంత్ర న్యాయ విచారణకు ముందుకు రావాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై విమర్శలతో కాలం గడుపుతోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యోగ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటీలు, కులగణనకు సంబంధించిన హామీలు, దళిత బంధు, గిరిజన సంక్షేమ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జయశంకర్ ఏకో పార్క్ అభివృద్ధికి తన ఎమ్మెల్యే పదవీకాలంలో డిఎంఎఫ్టి నిధులను మంజూరు చేసి కృషి చేశామని, ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పార్కును అభివృద్ధి చేశామని తెలిపారు. అలాంటి ప్రజా ప్రయోజన ప్రాజెక్టును వ్యక్తిగత లాభంతో ముడిపెట్టడం ముఖ్యమంత్రి అవివేకానికి నిదర్శన మన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి అసత్య ఆరోపణలు చేయడం మానుకొని, వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవ వేడుకలు



**వీణవంక సెప్టెంబర్ 18( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో స్థానిక స్వర్ణకారుల ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణకారులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో తమ కులవృత్తులు మరింత అభివృద్ధి చెందాలని, స్వర్ణకారులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంప్రదాయ వృత్తులను కాపాడుకుంటూ యువతకు వృత్తి నైపుణ్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్వర్ణకారులు సురోజు ప్రకాష్, శంకరాచారి, ఆదిమూర్తి, వెంకన్న, శ్రీనివాస్, సదానందాచారి, చందు, రవీందర్, రంజిత్, శ్రీమాన్, శ్యామ్, వేణు, రాఘవ, సంతోష్, ప్రమోద్, అజయ్, నిఖిల్, భాస్కర్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సుందరగిరిలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

## మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా విశ్వకర్మ పూజ మహోత్సవం..




**చిగురుమామిడి,సెప్టెంబర్17( పీపుల్స్ డైరీ):** సకల చరాచర సృష్టికి ప్రతి సృష్టి గావించి సర్వ మానవాళి మనగడకై అన్ని వృత్తుల వారికి సకల పనిముట్లు కల్పించి ప్రపంచాన్ని ముందుకు నడిపించే విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం సందర్భంగా సుందరగిరి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ పూజా కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి ఉప సర్పంచ్ మెడబోయిన రాజులు హాజరై స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పంచభూతాలకు ప్రతిరూపమైన విశ్వకర్మ పథకాన్ని ఆవిష్కరించి మండలం అంతా సస్యశ్యామలంగా ఉండాలని భగవంతుని ప్రార్ధించి తీర్థప్రసాదాలు స్వీకరించరు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ వార్డు మెంబర్లు పెసరు రాధాకృష్ణ, వంతడుపుల దిలీప్, శ్రీమూర్తి శ్రీనివాస్, గిరబోయిన రవీందర్ ఫ్యాక్స్ మాజీ చైర్మన్ జంగా రమణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు కోశాధికారి సిలుమోజు శ్రీకాంత్ గౌరవ సలహాదారు రాంపల్లి వెంకటచారి,రామోజు కృష్ణమాచారి సహాయ కార్యదర్శిలు రామోజు చంద్రమౌళి,విశ్వపతి వెంకటేష్, శ్రీరామోజు బ్రహ్మాచారి,కొత్తపెల్లి శ్రీకాంత్,కొత్తపెల్లి వినోద్ కుమార్, చిట్టంపల్లి మురళి, గొల్లపెల్లి సదాచారి,గుగ్గిళ్ళ వేణుమాధవ్, చొప్పదండి సుధాకర్, అనూవోజు బాలకృష్ణ చారి,కందారపు మల్లేశం, అనువోజు చిరంజీవి,వడ్లూరి నరేష్, రంగు రాజేందర్,రమేష్,జగదీశ్వర్ శ్రీనివాస్,కేదారి,ఎదులపురం శ్రీనివాస్,పెద్దపెల్లి రవీందర్, కనపర్తి బ్రహ్మానంద చారి, కందుకూరి సత్యనారాయణ, చొప్పదండి సదాచారి, మూర్తి శ్రీనివాస్,శ్రీనివాస్,తిరుపతి ప్రశాంత్,సూర్య ప్రకాష్ రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బాలికల కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 17 :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ, పరిశుభ్రత కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ వి. లలిత అధ్యక్షతన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణ, ప్రధాన గేటు పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ముళ్లపొదలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. లలిత మాట్లాడుతూ ప్లాస్టిక్, వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత పాటించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండి సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డి. కరుణాకర్ అధ్యాపకులు డి. రవీందర్, ఎస్. సదానందం, టి. నిర్మలాదేవి, బి. లక్ష్మయ్య, ఏ. సంపత్, ఎస్. కవిత, కే. స్వరూప, జి. కవిత, ఆస్మా పిర్దోస్, ఓ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు కే. గీతాంజలి, ఎస్. రాములు, రికార్డు అసిస్టెంట్ టి. రమాదేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్27 :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, జాతీయ నాయకుల చిత్రపటాలతో పాటు జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ దండి లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్న బోయిన అనూష, బూరుగు లత, కొండ రజిత , పిల్లి తిరుపతి , బొలిశెట్టి రాజు, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేని రమేష్, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్ , బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ హసన్, కాత ఏ మారుపాక గ్లోరీనాతో పాటు పురపాలక సంఘ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**సైదాపూర్ సెప్టెంబర్ 17 ( పీపుల్స్ డైరీ ) :** మండల కేంద్రంలో స్థానిక స్వర్ణకారుల ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంజనేయులు కట్లోజీ పెద్దన్నా చార్య ఉప్ప 5సర్పంచ్ వినయు కుమార్ ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వడ్రంగి స్వర్ణకారులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో తమ కులవృత్తులు మరింత అభివృద్ధి చెందాలని, స్వర్ణకారులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంప్రదాయ వృత్తులను కాపాడుకుంటూ యువతకు వృత్తి నైపుణ్యాన్ని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మజ నాయకులు జక్కోజు సుదర్శన్ చారి దుంపేట రమణాచారి పోలోజు రాజ్ కుమార్ చారి పెండోట రమేషాచారి అల్లెటి రమేష్ సద్గుణ చారి ఆంజనేయ చారి పుష్ప చారి రమేష్ కస్తూరి శ్రీనివాస చారి పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజా పాలన లో జాతీయ జెండా ఎగరవేసిన తహసిల్దార్

**సైదాపూర్, సెప్టెంబర్ 17: ( పీపుల్స్ డైరీ ) :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సైదాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయంతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఆధ్వర్యంలో గురువారం రోజున జాతీయ జెండా ఎగుర వేసి జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో యాదగిరి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాలను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ సీనియర్ అసిస్టెంట్ ప్రేమ్ సాగర్ ఆర్ఐలు వినోద్ కుమార్ రవీందర్ ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండల ఇన్చార్జిగా కూన కృష్ణంరాజు నియామకం



**చిగురుమామిడి,సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ):** ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) చిగురు మామిడి మండల ఇన్చార్జిగా ఇందుర్తి గ్రామానికి చెందిన ప్రముఖ యువజన నాయకుడు కూన కృష్ణంరాజు నియమితుల య్యారు. ఈ మేరకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే స్వామి,సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏఐవైఎఫ్ బలోపేతానికి,యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృష్ణంరాజు నిరంతరం కృషి చేస్తారనే నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. మండలంలోని నిరుద్యోగ, యువజన సమస్యలపై పోరాటా లను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కూన కృష్ణంరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ కలలుగన్న దేశం సాధించడమే లక్ష్యంతో పనిచేస్తామని, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. తన నియామకానికి సహకరించిన ఏఐవైఎఫ్ జిల్లా, మండల నాయకత్వానికి కూన కృష్ణంరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన కాంతాల శ్రీనివాస్ రెడ్డి, అందె చిన్నస్వామి,బూడిద సదశివ, పైడిపెల్లి వెంకటేష్ గౌడ్,ఎండీ ఉస్మాన్ పాషాలకు ధన్యవాదములు తెలిపారు,కృష్ణంరాజు నియమకం పట్ల మండలంలోని పలు గ్రామాల్లో యువకులు స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.

# సైదాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ

- బీజేపీ మండల అధ్యక్షులు దించనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ
- మోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ
- అభయాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన నాయకులు

**సైదాపూర్ సెప్టెంబర్ 17:( పీపుల్స్ డైరీ) :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైదాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు దించనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆనాటి రజాకార్ల అరాచకాలు, ప్రజలపై జరిగిన అక్రమాలు, తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన పోలీస్ చర్య ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, హక్కులు, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, యువతకు ఈ చారిత్రక విషయాలను వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

### ఘనంగా సైదాపూర్ లో మోదీ జన్మదిన వేడుకలు

అనంతరం భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలకు పండ్లను పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి, ప్రజాసేవలో చేస్తున్న కృషిని గుర్తుచేసుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోదీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

### "సైదాపూర్ అభయా ఆంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు

తదుపరి సైదాపూర్ అభయ ఆంజనేయ ఆలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలని, దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, దేశం మరింత అభివృద్ధి చెందాలని శివుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో



బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మహిళా మోర్చా నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మదన్మోహన్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు జంపాల సంతోష్ బైర శ్రీనివాస్ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షులు గొర్రె అశోక్ రెడ్డి బొమ్మటి వీరన్న పోతరాజు సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల భరద్వాజ్ మునిపల అశోక్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రమ్య శ్రీనాథ్ దళిత మోర్చా మండల అధ్యక్షులు తెల్లారి యాదగిరి ఓబీసీ మోర్చా మండలం అధ్యక్షులు రాజు బిజెపి మండల కార్యదర్శిలు సాగర్ కిరణ్ సతీష్ బిజెపి నాయకులు నెల్లి శ్రీనివాస్ సతీష్ కృష్ణ ప్రసాద్ వినోద్ కిరణ్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు 200 రోజుల ఉపాధి కల్పించాలి.. రోజుకు రూ.600 కూలి చెల్లించాలి

### ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలి!

**సింగరేణి (కారేపల్లి), సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలపై భారాన్ని తగ్గించాలని, పేద కుటుంబాలకు ఏడాదికి 200 రోజుల ఉపాధి హామీ పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బొక్కలతండ గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాగేశ్వరరావు అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు మంచి నూనె, పప్పులు, పంచదార, చింతపండు, గోధుమలు తదితర 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని



కోరారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు తగ్గి కూలీలకు ఉపాధి దొరకడం లేదని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన మహిళలకు నెలకు రూ.2,500, భూమిలేని పేదలకు ఏడాదికి రూ.12,000, ఆసరా పెన్షన్ల పెంపు, కొత్త పెన్షన్ల విడుదల తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులు కేటాయించి పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ధరల నియంత్రణకు, ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి కూలీలకు నిరంతరం పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు షేక్ సైదులు మేస్త్రి, బానోత్ శ్రీను, మాలోత్ బాలు, అజ్మీర వినోద్ కుమార్, బావుసింగ్, రాములు, వీరన్న, సక్కుబాయి, సరోజిని, దేవి, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈ అధికారులు ఎవరి మాట వినరు..?ఎమ్మెల్యే ఆదేశాల ధిక్కరణ



మండల సభ పాత చిత్రం

**చిట్యాల, సెప్టెంబర్17 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కరెంటు అధికారుల నిర్లక్ష్యం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే సీతయ్య ఎవరి మాట వినడు..అనే సినిమా డైలాగ్ ను నిజం చేస్తూ చిట్యాల మండల కరెంటు అధికారులు కూడా ఎవరి మాట వినరు అనే విధంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలను చిట్యాల మండల కరెంటు అధికారులు బేఖాతరు చేస్తున్నారని ధిక్కరిస్తున్నారని మండల కరెంటు బాధితులు ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో కరెంట్ అధికారుల పనితీరుపై ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు చెప్పిన ఆదేశాలను వినకుండా కరెంట్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండలంలోని ప్రజాప్రతినిధులు ఆరోపణలు గుప్పిస్తు న్నారు. గత నెల అనగా ఆగస్టు 5న చిట్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాల అమలు మరియు గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యకలాపాలపై మండల స్థాయి సమీక్ష సమావేశం ఎంపీడీవో జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అంశాల వారీగా వివిధ ప్రభుత్వ శాఖలపై సమీక్ష జరుపుతున్న క్రమంలో కరెంటు సమస్యల మండలంలో కోకోల్లోల్లలుగా ఉన్నాయని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని సర్పంచులు ప్రజాప్రతినిధులు ఆరోపణలు చేసినా కూడా కరెంట్ అధికారుల తీరు మారడం లేదు. ఇండ్లలోని కరెంటు స్తంభాల వైర్లు ఇండ్ల మీద నుండి వెళుతుంటే అదేవిధంగా లూజ్ వైర్లను సరిచేయాలని అవసరమైన చోట కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మండల స్థాయి సమీక్ష సమావేశంలో కరెంటు అధికారులకు ఆదేశాలు జారీ చేసినా కూడా కరెంట్ అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో కరెంటు పోల్స్ ఇంటి ఆవరణంలో వేసిన వాటిని షిఫ్టింగ్ చేయాలంటే మీ సేవలో ఛాలాను కట్టాలని కరెంట్ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత ప్రజలు తెలుపుతున్నారు. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరెంటు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసినా కూడా కరెంట్ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇండ్లపై కరెంటు వైర్లు పోవడం వలన ఆయా ఇండ్ల ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయాందోళనతో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందోనని ఆందోళనతో బ్రతకాల్సి వస్తుంది. ఇలాంటి సమస్యలను ఒక్క రూపాయి కూడా లేకుండా కరెంట్ అధికారులు పరిష్కరించాలని స్వయానా ఎమ్మెల్యే చెప్పినా కూడా కరెంటు అధికారులు పట్టించుకోవడం లేదంటే ఎమ్మెల్యే ఆదేశాలను కరెంట్ అధికారులు ధిక్కరించినట్లే అవుతుందని గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి మ-రోసారి కరెంట్ అధికారులకు ఆదేశాలిచ్చి మండలంలో కరెంటు సమస్యలు లేకుండా చేయాలని బాధితులు ప్రజలు కోరుతున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంక్ సేవలు ఎంతో దోహదపడతాయి

- సుందరగిరిలో ఘనంగా ఇండియన్ బ్యాంక్ ప్రారంభోత్సవం..
- బ్యాంకు ప్రారంభోత్సవానికి హాజరైన డిఆర్డిఓ పిడి మచ్చ గీత..
- ఖాతాదారులకు వేగవంతమైన,నాణ్యమైన, నమ్మకమైన సేవలు అందించడమే ఇండియన్ బ్యాంకు యొక్క ప్రధాన లక్ష్యమన్న బ్యాంక్ జోనల్ మేనేజర్ సుధాకర్ రావు





**చిగురుమామిడి,సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు సేవలు ఎంతో దోహద పడతాయని,బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని హార్థిక అభివృద్ధి చెందాలని కరీంనగర్ డిఆర్డిఓ పిడి మచ్చ గీత పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో అత్యాధునిక సదుపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ డిఆర్డిఓ పిడి మచ్చ గీత మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించడంలో బ్యాంకుల పాత్ర కీలకమన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఇండియన్ బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సదుపాయాలను,ఆర్థిక సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని వారు పిలుపునిచ్చారు. సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో అత్యాధునిక వసతులతో బ్యాంక్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు,రైతులకు బ్యాంకింగ్ సేవలు మరింత చెంతకు చేరడం సంతోషక రమన్నారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సుధాకరా రావు మాట్లాడుతూ ఖాతాదారులకు వేగవంతమైన, నాణ్యమైన, నమ్మకమైన సేవలు అందించడమే ఇండియన్ బ్యాంకు యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, బ్యాంకు మేనేజర్ బాబు, ఐకెపి ఏపీఎం రజిత, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, అలవాల శంకర్,గుళ్ళ రజిత రాజు, ఉపసర్పంచ్ లు మెడ బోయిన రాజు, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్, బ్యాంక్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం





ఖమ్మం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ... సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట, ఎంజేపీటీ బీసి, డబ్ల్యూఆర్జేసి, లంకపల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యుఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు, వెంపడి రామకృష్ణ, ఎస్కే. మహ మూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసా య, ఉద్యానవన, డిఆర్డిఎ, సంక్షేమం, వైద్య ఆరోగ్య, అటవీ, విద్యా, ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ సంక్షేమం, విద్యుత్, సైబర్ నేరాలు, టిజి ఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సిఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

ఖమ్మం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జాతీయ పతాక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్య పాలనకు నూతన అధ్యాయం ప్రారంభమైనదని, తెలంగాణ ప్రజల పోరాటాలు, త్యాగాలు, ప్రజాస్వామ్య ఆకాంక్షలు, స్వేచ్ఛ కోసం సాగిన ఉద్యమాలను ఈ సందర్భంగా స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ... ప్రజా సేవలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు కీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చేయడంతో పాటు సుపరిపాలనను బలోపేతం చేయడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు శేషు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగు వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస రావు తదితర గెజిటెడ్ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులున్నారు.

## గ్రంథాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



మట్టెవాడ, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ భారత మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో భారత హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. జవహర్లాల్ నెహ్రూ భారత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర మిలిటరీని హైదరాబాద్ కు తరలించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘనత కేంద్ర మొట్టమొదటి కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు మేకల చిన్నబాబు, మచ్చ అరుణ, లలిత, రజిత, లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్ , గుల్లపల్లి రామకృష్ణ, బూర సురేష్, విశాల్ బాబు, సదానందం, నాగరాజు, నవీన్, కిరణ్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల పోరాట స్ఫూర్తి, త్యాగాలకు ప్రతీక తెలంగాణ

శాయంపేట,సెప్టెంబర్ 17,(పీపుల్స్ డైరీ) : నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తోనే నేడు ప్రజాపాలన సాధించుకున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి త్యాగాలకు ప్రతీకగా సాధించుకున్న విజయం ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం అని తెలిపారు. తెలంగాణలో ప్రజా పాలనను బలోపేతం చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం అని అన్నారు. మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు , చిందం రవి, కుసుమ శరత్, బాసని ప్రకాష్,హైదర్, చింతల రవి పాల్, లడే రాజ్ కుమార్,మామిడిపల్లి సాంబయ్య,శంకరాచారి, బూర రమేష్, రాజేందర్, వరదరాజు, కట్టయ్య, , రఫీ, సుదర్శన్, అనిల్, మార్కండేయ, పత్తి శీను, దిలీప్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్‌పురం ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన



ఏన్కూరు సెప్టెంబర్ 17 పీపుల్స్ డైరీ) : మండల పరిధిలోని బిఆర్‌పురం ఉన్నత పాఠశాలలో గురువారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సాగి సుజాత మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుండి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువల ప్రాముఖ్యతను వివరించారు. దేశ సమైక్యత, జాతీయ భావనలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగి సుజాత, సర్పంచ్ సాగబోయిన రాణి, ఉప సర్పంచ్ బరపటి వెంకటనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హేమలత, పాఠశాల సిబ్బంది పొట్ట రామారావు, శ్రీనివాసరావు, పుల్లయ్య, నాగేశ్వర రావు, కృష్ణ, బావ్ సింగ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు యూనిఫాం, షూస్ అందజేశారు.

## బల్దియాలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



మట్టెవాడ, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ): ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన, జవాబుదారీ తనంతో కూడిన పాలన అందించడమే ప్రజాపాలన లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి కోసం ప్రతి అధికారి, సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల విశ్వాసమే పాలనకు బలం అని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న, అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా, సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, ముఖ్య ఉద్యానవన అధికారి లక్ష్మారెడ్డి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్ధన్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అకౌంట్స్ అధికారి శివలింగం, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిది



శాయంపేట, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నరహరిశెట్టి రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాయరాకుల మొగిలి హాజరై మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు అని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు చేసిన పోరాటం, త్యాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భారతీయ జనతా పార్టీ నిరంతరం ముందుండి పోరాడుతోందని ఆయన తెలిపారు. దేశ చరిత్రను, విమోచన ఉద్యమంలో పాల్గొన్న వీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడం, యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడం బీజేపీ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. 2022లో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించింది.చరిత్రను మరచిపోకుండా, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాయరాకుల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఉప్పు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్,వనం దేవరాజు, మండల కార్యదర్శి మేకల సుమన్, బూత్ అధ్యక్షులు కోడేపాక సంజీవరావు, కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, కొంగర సుధాకర్, కుక్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాశిబుగ్గలో జాతీయ జెండా ఆవిష్కరణ

మట్టెవాడ, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలో కాశిబుగ్గ సర్కిల్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ మేయర్ తక్కలపల్లి రాజేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు బిజెపి సీనియర్ నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మల్లాడి తిరుపతిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



గణపురం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ మండల కన్వీనర్ మంద మహేష్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని గణపురం మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్, బోద్దుల మొగిలి, మందసు మొగిలి, ఎన్నిండ్ల సమ్మయ్య, నాయకపు నర్సింహ రాములు, గోరంటాల రాజయ్య, మాడిశెట్టి సాంబశివుడు, బడిగ భద్రయ్య, అలాగే మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తిరుపతి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదులను సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రతిఘటించాలి!



మట్టెవాడ, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చరిత్రను వక్రీకరించే మతోన్మాద శక్తులను నాటి తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రతిఘటించాలని ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా 17న గురువారం ఎంసీపీఐ (యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ఓంకార్ భవన్ లో నిర్వహించిన సభ నగర కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలోనే అత్యంత గొప్ప ప్రజా పోరాటాల్లో ఒకటని అన్నారు. 1946 నుంచి 1951 వరకు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం, దోపిడీకి వ్యతిరేకంగా, సామాజిక విముక్తి కోసం సాగిందని ఆయన తెలిపారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీ, దొరల పెత్తనం, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు, యువత ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వంటి అమరవీరులు, పోరాట యోధులు ప్రజల్లో తిరుగుబాటు స్ఫూర్తిని రగిలించారని రవి అన్నారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సంఘటితమై భూస్వామ్య దోపిడీకి సవాల్ విసిరారని తెలిపారు. భూమి, ఉపాధి, విద్య, వైద్యం, గృహం, సామాజిక భద్రత వంటి మౌలిక హక్కుల కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పోలిట్‌బ్యూరో సభ్యులు మోర్తాల చందర్ రావు, కేంద్ర కమిటి సభ్యులు సింగతి సాంబయ్య, గోనె కుమారస్వామి, నాయకులు హెన్ రెడ్డి హంసరెడ్డి, నర్ర ప్రతాప్, కుసుంబ బాపురావు, రాగసుధ, ముక్కెర రామస్వామి, నాగెల్లి కొమురయ్య, సింగతి మల్లికార్జున్, గద్దం నాగార్జున, నర్సయ్య, బాషపాక రమేష్, మాలోతు ప్రత్యుష, గణిపాక ఓదెలు, దాసు, అప్పనపూరి నర్సయ్య, ముత్యం లలిత, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాలని సమావేశం పిలుపునిచ్చింది.



## ఘనంగా ప్రధాని మోదీ జన్మదినోత్సవం

**మొక్కలు నాటిన బీజేపీ నాయకులు : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**శాయంపేట, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** భరతమాత ముద్దుబిడ్డ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా బీజేపీ శాయంపేట మండల శాఖ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శాయంపేట మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా శాయంపేట మండలంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.ప్రధాని మోదీ సేవాభావాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఉప్పు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్,వనం దేవరాజు, మండల కార్యదర్శి మేకల సుమన్, బూత్ అధ్యక్షులు కోడేపాక సంజీవరావు, కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, కొంగర సుధాకర్, కుక్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులు ఉండాలి

**వ్యవసాయ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి**



**కేసముద్రం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** మండలం కలవల మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా చేతుల మీదుగా షూ టై, ఐడి కార్డ్స్, బ్యాగ్స్, యూనిఫామ్ పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చక్కటి యూనిఫాంలో పాఠశాలకు రావాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రతి విద్యార్థికి యూనిఫాం అందే విధంగా చర్యలు తీసుకొని విద్యకు ఎనలేని సేవ చేస్తున్నారని ఉద్బోధించారు. అనంతరం పాఠశాలలో హెల్త్ క్యాంపు, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం పాల్గొని విద్యార్థులకు చక్కటి సూచనలు అందించారు. ఉత్తమ అవార్డు గ్రహీత పార్థసారథిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉప సర్పంచ్ పెదగాని రవి , పంచాయతీ సెక్రటరీ మనోజ్ ,వార్డు సభ్యులు పిచ్చయ్య, గండు శీను, రామ్మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష, యాకయ్య చంద్రశేఖర్, పార్థు, శ్రీదేవి ,శ్వేత, నరసయ్య, రేణుక ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## హమారా ప్రసాద్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి



**చిట్యాల, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** దళిత ద్రోహి హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని దళిత సమాజానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ టేకుమట్ల మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు ఎలుకటి రాజయ్య మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ హమారా ప్రసాద్ అనే దళిత ద్రోహి బీజేపీ మతోన్మాద శక్తులతో చేతులు కలిపి రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా కల్పిత నాయకుడు అని రచనలు చేయడం దళిత జాతిని అవమానించడమే అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే దేశంలో స్వేచ్ఛ తో హమారా ప్రసాద్ లాంటి దేశ ద్రోహులు విచ్చలవిడిగా మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ను హేళన చేస్తూ మాట్లాడుతున్నారని ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి వాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ లాంటి వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసారపుఅభాస్కర్ మారపెల్లి రాజకొమురయ్య అంబాల రమేష్ బొజ్జపెల్లి ప్రభాకర్ మచ్చ రాజయ్య అంబాల అశ్వథామ మారపెల్లి కొమురయ్య ఆకునూరి మధునయ్య జీడీ సదయ్య బూడిది కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్‌కే ప్రాధాన్యత : డీఈవో లలిత



**చిట్యాల, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఎంపిక ప్రక్రియపై భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) లలిత గురువారం స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అభ్యర్థుల విద్యార్హతలు సంబంధిత సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. మెరిట్ ఆధారంగా ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులకు అందుకు సంబంధించిన అర్హతా ధ్రువపత్రాలు కలిగి ఉన్న వారికి ఎంపికలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని డీఈవో లలిత పేర్కొన్నారు. పోస్టుల భర్తీలో ఎలాంటి ఇతర అంశాలకు తావు లేకుండా దరఖాస్తుల్లో పేర్కొన్న అర్హతలు సర్టిఫికెట్ల పరిశీలన మెరిట్ ఆధారంగానే ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. దీంతో ప్రీ ప్రైమరీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హత మెరిట్ కలిగిన వారికే ప్రాధాన్యత లభించనుంది.

## కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్ట్

**గణపురం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** వివాహిత మహిళను కిడ్నాప్ చేసినట్లు నమోదైన కేసులో నిందితుడు తరాల చక్రిని గణపురం పోలీసులు అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరుపరిచారు. గణపురం ఎస్ఐ బి. అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తరాల చక్రి అదే గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళను కిడ్నాప్ చేసి తీసుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు తరాల చక్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసుకు సంబంధించిన వివరాలపై విచారణ జరిపి, నిందితుడిని గురువారం న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

# స్వచ్ఛతే సేవ -- సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛ వరంగల్ నిర్మిద్దాం!

**నేటి నుండి అక్టోబర్ 17 వరకు విస్తృత కార్యక్రమాలు - జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న**

**మట్టెవాడ, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ):** స్వచ్ఛతే సేవ.. సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛ వరంగల్ నిర్మిద్దామని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవా--2026లో భాగంగా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో గురువారం అలంకార్ జంక్షన్ వద్ద గల కాలువలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కమిషనర్ వెంకన్న ప్రారంభించారు. సిబ్బందితో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన నగరం ప్రజల సమష్టి బాధ్యతతోనే సాధ్యమవుతుందని తెలిపారు. "స్వచ్ఛత మే సహభాగ్ -- స్వచ్ఛ భారత్, వికసిత్ భారత్" సందేశంతో ప్రజల్లో బాధ్యతను పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. అలంకార్ జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాలువ వద్ద, రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించడం





తో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు. "మన నగరం -- మన బాధ్యత, మన పరిసరాలు -- మన బాధ్యత" అనే స్ఫూర్తితో ప్రజలు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వరంగల్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కమిషనర్ కోరారు. నేటి (సెప్టెంబర్ 17) నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తూ, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా సహకరించాలని కోరారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు "ఏక్ పెడ్ మా కే నామ్"లో భాగంగా మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి**

**గణపురం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలోని మహిళా సంఘాలు వీవో సంఘాలకు ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికలను నిబంధనల ప్రకారం నిర్వహించి పారదర్శకతను తీసుకురావాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి డిమాండ్ చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలో 364 మహిళా సంఘాలు ఉన్నాయని తెలిపారు. వీవో సంఘాల ఎన్నికలు ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొన్ని చోట్ల సుదీర్ఘకాలంగా ఎన్నికలు నిర్వహించకుండా ఒకరిద్దరు వ్యక్తులే అధ్యక్షులుగా కొనసాగుతున్నారని ఆయన ఆరోపించారు. ఎనిమిది, పది సంవత్సరాలుగా పదవుల్లో కొనసాగుతున్న వారు లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల్లో జరుగుతున్న వ్యవహారాలపై ప్రశ్నించే వారిపై అధికారుల సమక్షంలోనే దాడులకు పాల్ప



డుతున్నారని ఆరోపించారు. మహిళా సాధికారత పేరుతో మహిళలపై దాడులు చేయడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సమర్థనీయం కాదని రవి ప్రశ్నించారు. మహిళా సంఘాల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ప్రజాధనం వృథా అవుతోందని ఆరోపించారు. సమస్యను అధికారులు ఉదాసీనంగా వదిలివేస్తే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి, మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, ఇంజపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విముక్తి పోరాటం.. పాఠాల్లోకి రావాలి..!

**జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్**

**గణపురం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** దేశమంతా స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోయిన వేళ హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం పాలనలోనే కొనసాగిందని, రజాకార్ల దౌర్జన్యాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ముదిరాజ్ మహాసభ, సోషల్ జస్టిస్ ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, అందులో పాల్గొన్న యోధుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కాలేదని ఆయన తెలిపారు. నిజాం పాలనలో ప్రజలు స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తూ భయానక పరిస్థితుల్లో జీవించాల్సి వచ్చిందన్నారు. రజాకార్ల దౌర్జన్యాలు, దొరల పెత్తనం,




వెట్టిచాకిరీ, ప్రజలపై అణచివేతకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుబాట్లు ఉధృతమయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను వాస్తవ ఆధారాలతో భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 17 ప్రాధాన్యాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకుల సుభాష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## మోదీ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



**గణపురం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం పండ్ల పంపిణీ చేశారు. బిజెపి నాయకులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, చెంచు కాలనీ, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు పండ్లు అందజేసి వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు దుగ్గిశెట్టి పున్నం చందర్, మండల ప్రధాన కార్యదర్శి బోనగాని రాజశేఖర్, బూత్ అధ్యక్షులు వేముల రమేష్, కంకణాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 13 మందికి జరిమాన - ఒకరికి జైలుశిక్ష


**మట్టెవాడ, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి, ట్రాఫిక్ అదనపు డీసీపీ ఆర్.ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 14 మంది వ్యక్తులను వరంగల్ సెకండ్ క్లాస్ కోర్టు 3వ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ అంకేశ్వరపు కమలాకర్ ఎదుట హాజరుపరచగా ఏనుమాములకు చెందిన పత్రి సోమేశ్వర్ (36)కు ఆరు రోజులు జైలుశిక్ష విధించగా పరకాల సబ్ జైలుకు పంపి, మిగతా 13 మంది వ్యక్తులకు కోర్టు రూ.15,000 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కోడూరి సుజాత తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**చిట్యాల, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు 110 మంది విద్యార్థులకు గురువారం యూనిఫాం షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయశ్రీ డీపీఎం చౌహాన్ మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొ ని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. సెర్ప్ ద్వారా ఈ యూనిఫాం అందించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ కు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఏపీఎం కోటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి నీలిమారెడ్డి కల్పన విజయలక్ష్మి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎండీ దర్గా కార్యదర్శి నిర్మల కోశాధికారి లత ఉమ సీసీ సాంబ శివుడు అకౌంటెంట్ సరస్వతి టైలర్లు సిఆర్పిలు సుమలత తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 ( పీపుల్స్ డైరీ) :** మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన వెన్నపు లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుమారుడితో పదవ తరగతి కలిసి చదువుకున్న బాల్యమిత్రులు బాధిత కుటుంబాన్ని గురువారం సందర్శించి వారి మిత్రుని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మంగ రాజు, కార్తీక్, సురేష్, జగన్, సనిత్, ప్రణయ్, దిలీప్, రాజేష్, మల్లి, కార్తీక్, శేఖర్, రామకృష్ణ, మౌనిక, అనిల్, తదితరులు పాల్గొన్నారు

# కేటీపీపీలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**హాజరైన చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాశ్ దంపతులు**

**గణపురం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని కేటీపీపీలో విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్వీస్ బిల్డింగ్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై విశ్వకర్మ భగవానునికి వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాశ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ విభాగాలకు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్లు దంపతులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రాచీన కాలం నుంచి విశ్వకర్మ వంశీయులు సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. రాజ్య పరిపాలనతో పాటు రాజగురువులుగా, గురుకుల ఆచార్యులుగా, ఖగోళ విజ్ఞానులుగా, శిల్పాచార్యులుగా, స్థపతులుగా తమ ప్రతిభను చాటుకున్నారని పేర్కొన్నారు. అస్త్ర, శస్త్ర



నిర్మాణం, వివిధ యంత్రాల రూపకల్పన, నిర్మాణ రంగం తదితర అనేక విభాగాల్లో వారి నైపుణ్యం విశిష్టమైనదని తెలిపారు. నాగరిక సమాజ నిర్మాణంలో విశ్వకర్మ వంశీయుల పాత్ర కీలకమైందని పేర్కొంటూ.. వారి విద్య, విజ్ఞానం, నైపుణ్యాలను పరిరక్షించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం, రాష్ట్రం, దేశం సర్వతోముఖాభివృద్ధికి విశ్వబ్రాహ్మణుల ప్రతిభను వినియోగించుకునేలా అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేటీపీపీ మహిళా ఉద్యోగులు, ఇంజనీర్లు, ఓ,ఎం విభాగం కార్మికులు, ఆర్టిజన్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ఖమ్మం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీ నాయకులు ఖమ్మం రూరల్ ఎంవి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్ లో చేరారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరి హరినాధ బాబు, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరా రెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, సర్పంచ్ పాపా నాయక్, ప్రతాపనేని రఘు, గుండు నాగేశ్వరావు, బుర్ర రాజేష్, టీం పొంగులేటి పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరెంపుల బద్రిసాయి తదితరులున్నారు.

## ఏన్కూరు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా ఇస్లావత్ నరసింహ



**ఏన్కూరు, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరులో గురువారం ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇస్లావత్ నరసింహ, ప్రధాన కార్యదర్శిగా బానోతు రమేష్, కోశాధికారిగా ఎమ్మెస్ గోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా ఎలుగోటి అశోక్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా భానోత్ గోపికృష్ణ, ప్రచార కార్యదర్శులుగా వినోద్ కుమార్, ధరావత్ రాము, కార్యవర్గ కార్యదర్శులుగా సాయి లక్ష్మణ్, గుగులోత్ మజీలాల్, గౌరవ సలహాదారులుగా బాలబత్తుల శివకుమార్, జాయింట్ సెక్రటరీగా కాటేపల్లి చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు భావసింగ్, ఠాగూర్, గోపి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఐక్యతను కాపాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించొద్దు




**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబరు 17 (పీపుల్స్ డైరీ) :** చారిత్రాత్మక వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను అబద్ధాలతో, వక్రీకరణలతో మసకబార్చడం సరికాదని సీపీఎం నాయకులు అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ గురువారం ఇల్లందులోని ఏలూరు భవన్‌లో నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, ఖాదర్, కోడెం బోస్, మాదారపు వెంకటేశ్వర్లు, అబ్బాస్, సోమ సుజాత, సత్యనారాయణ కోరి, సోమ కృష్ణ, వీరయ్య, వెంకటేశ్వర్లు, దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

**ఖమ్మం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 173 మంది లబ్ధిదారులకు రూ.50.86 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మల్లెపల్లి గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లు, మునిగేపల్లి గ్రామంలో 12 మందికి ఇండ్ల



స్థలాల పట్టాలు పంపిణీ ని మంత్రి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ఇప్పటివరకు సుమారు రూ. 3,250 కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యాప్తంగా పేదల వైద్య సహాయం కోసం అందించామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులున్నారు.

## ఏన్కూరులో ఘనంగా విశ్వకర్మ జయంతి

**ఏన్కూరు, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరులోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో గురువారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత విశ్వకర్మ జెండాను మండల సంఘం అధ్యక్షుడు అత్తలూరి కోటా చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూజలు, అభిషేకాలు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో విశ్వబ్రాహ్మణ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. అనంతరం ఏన్కూరులో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ర్యాలీ నిర్వహించారు. జై విశ్వకర్మ, జై జై విశ్వకర్మ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జుజ్జూరి కృష్ణమాచారి, బాల బత్తుల శివకుమా ర్, రుద్రాక్షల నాగచారి



, బండపల్లి బ్రహ్మచారి, కృష్ణ, లింగాచారి, కోటచారి, వెంకటాచారి, నాగేశ్వరరావు, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు. టి యల్ పేటలో జరిగిన విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, ఉపసర్పంచ్



నామ వెంకయ్య, సీనియర్ జర్నలిస్ట్ జుజ్జూరి కృష్ణమాచారి, సంఘం మండల ఉపాధ్యక్షులు రుద్రాక్షల నాగాచారి, నరసింహ చారి, సత్యనారాయణ చారి, మునిగడప సురేష్, జుజ్జూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అసమానతల సమాజాన్ని అసాధారణ త్యాగాలతో మార్చాలి




**ఖమ్మం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచంలో అసమానతలు పెరిగిపోయి ప్రజలు అనేక నిరుద్యోగము అధిక ధరలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటన్నిటికీ కారణమైన పాలకులు అనుసరిస్తున్న పెట్టుబడి దారి కార్పొరేట్ దోపిడీ విధానాలపై కార్మిక వర్గం అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు పిలుపునిచ్చారు. గురువారం నిజాంబాద్ జిల్లాలో సిరికొండ మండలం గట్కోలు గ్రామంలో పార్టీ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.కృష్ణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా "రాజకీయ భూగోళం- జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు" పోటు రంగారావు హాజరై పాల్గొని ప్రసంగిస్తూ, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక సంక్షేమం పేరిట 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి, కార్మిక హక్కులను కాలరాచివేసిందని కార్మికులను కట్టు బానిసలుగా యాజమాన్యాలకు లాభాలు చేకూర్చే వారిగా తయారుచేసినారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : భాస్కర్‌రావు

**గణపురం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధికి సమన్వ య ప్రాధాన్యం ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం గణపురం మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి కుటుంబ సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజా అవసరాలకు అనుగుణంగా



ప్రజా పాలన కొనసాగుతుందని భాస్కర్‌రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, నాయకులు చోటే మియా, తిరుపతి గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం దుర్మార్గం




ఖమ్మం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) : ఖమ్మం నగరంలో 3 టౌన్ పరిధిలోని శ్రీనివాస నగర్ ఏరియాలో టింబర్ డిపో ప్రాంతంలో సుమారు 650 మంది కుటుంబాలు గత 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటూ వ్యవసాయ మార్కెట్లో, ఇతర ప్రాంతంలో కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు కుటుంబాలను ఒకేసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిడుగు లాంటి వార్త చెప్పి వారిని ఉన్న పలంగా ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్యని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నగర కార్యదర్శి శోభ ఆవేదన వ్యక్తం చేశారు. నగరం విశాలంగా కనిపించాలని అభివృద్ధి కావాలని దానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ వ్యతిరేకం కాదు కానీ ఎన్నో సంవత్సరాల నుండి అక్కడే ఉండి తన జీవితాన్ని సర్వస్వం ధారబోసి నివాసముంటున్న కుటుంబాలకు ప్రత్యామ్నయం చూడకుండా ఖాళీ చేయమని చెప్పడం సరైన పద్ధతి కాదని జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు కీలక మంత్రులు 650 మంది కుటుంబాల జీవన పరిస్థితులు చూసి వారికి తక్షణమే ప్రత్యేక స్థలాలను చూసి ఇండ్లు కట్టించిన తర్వాత మాత్రమే వాళ్ళు ఖాళి చేపిశీచ్చా లని వారు డిమాండ్ చేశారు.

## చిట్యాలలో విమోచన ప్రజాపాలన దినోత్సవం



**చిట్యాల, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ మాజీ సర్పంచ్ లు చిలుకల రాయకోమురు కొక్కుల సదానందం మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత తిరుపతి కట్కూరి పద్మ నరేందర్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి సీనియర్ నాయకులు గడ్డం కొమురయ్య అరెపెల్లి నర్సింహా రాములు బొంపెల్లి కిషన్ శనిగరపు మొగిలి కొక్కుల రమేష్ కోర్రి సాంబశివుడు కొర్రి మైసయ్య సరిగొమ్ముల సదయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా దినేష్ తీగల నాగరాజు కంచర్ల రాంబాబు కట్కూరి సుమన్ బలుగు నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల్లో విమోచన చరిత్రను చేర్చాలి

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి

**కేసముద్రం, సెప్టెంబర్ 17 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే సెంటర్‌లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ... ఈ విమోచన కోసం అనేకమంది రైతులు, మహిళలు, యువకులు, సామాన్య ప్రజలు పోరాడి ప్రాణత్యాగాలు చేశారు. భారత ఐక్యతకోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన రాజకీయసంకల్పం, భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ పోలో ఈచారిత్రక పరిణామంలో కీలక పాత్ర పోషించాయి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, ఓలం శ్రీనివాస్, మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి, సేవ పక్వాడ్ కన్వీనర్ బానోతు రాము, లెంకలపల్లి శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, గాంతి



వెంకట్ రెడ్డి,ముదిరెడ్డి మురళీధర్ రెడ్డి, బానోత్ సంపత్, భూక్య విజయ్,వేముల సతీష్ రెడ్డి, పోలపల్లి సంపత్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, బండి వెంకన్న, బానోత్ యాకూబ్, భూక్య రవి, జాటోత్ నరేష్, జుజ్జూరు వీరభద్ర చారి, బొద్దుల సతీష్, ముత్యం ఉమేష్ గౌడ్, పూజారి సతీష్, బానోత్ రమేష్ , ఒంటెల ప్రభాకర్ రెడ్డి, బెజ్జం సురేష్ , వల్లాల అనిల్ బుల్లోజు వీరన్న ,బానోత్ సురేందర్ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థులు తెలంగాణ చరిత్రను తెలుసుకోవాలి

**చిట్యాల,సెప్టెంబర్17 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీదేవి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.యుగంధర్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలంగాణ చరిత్ర విమోచన ఉద్యమం మరియు తెలంగాణ సంస్కృతికి సంబంధించిన క్విజ్ పోటీని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బి.శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.యుగంధర్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## విమోచన దినోత్సవంగానే నిర్వహించాలి : శ్రీకాంత్‌రెడ్డి



**ఆత్మకూరు, సెప్టెంబరు 17 (పీపుల్స్ డైరీ) :** సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగానే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటంలో ఎందరో అమరులయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, ఇర్సడ్ల సదానందం, ఎదులాపురం శ్రావణ్‌కుమార్, సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పైడి పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, వేములపల్లి శ్రీలత, మామునూరు శ్రీనివాస్, ముద్దేర గోపాల్, రాచర్ల నరేష్, వంగాల బుచ్చిరెడ్డి, జక్కుల మహేందర్, పీసాల సాంబయ్య, మాచర్ల స్వామి, బలభద్ర దినేష్, పెండ్యాల సునీల్‌రెడ్డి, బత్తిని వీరస్వామి, యాద కుమార్, పోగుల యాదగిరి, రత్నాకర్, కందికొండ ప్రవీణ్, చిరంజీవి, ఆవుల సాంబయ్య, సాయిరాం, దిలీప్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కరకగూడెంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కరకగూడెం, సెప్టెంబర్ 17:(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో వట్టం కాంతయ్య గురువారం ఉదయం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:45 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మీడియా ప్రతినిధులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంపీడీఓ శ్రీనివాస్ రావు,తహసీల్దార్ వట్టం కాంతయ్య



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com

# యూట్యూబర్ వైష్ణవి భర్త నడిరోడ్డుపై దారుణహత్య..

## 8 సెకన్లలో 9 కత్తిపోట్లు, సీసీటీవీ వైరల్ వీడియో

పీపుల్స్‌డైరీ-నిజామాబాద్ : నిజామాబాద్ నగరంలో పట్టపగలే దారుణ హత్య చోటుచేసుకుంది. ప్రముఖ యూట్యూబర్ వైష్ణవి భర్తగా గుర్తింపు పొందిన చిత్తరి హరిబాబును గుర్తుతెలియని దుండగులు నడిరోడ్డుపై కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఆర్ఆర్ చౌరస్తా సమీపంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కారులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు హరిబాబుపై దాడికి పాల్పడి అక్కడి నుంచి అదే వాహనంలో పరారైనట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. హరిబాబు ఆర్ఆర్ చౌరస్తా సమీపంలో ఉండగా కారులో వచ్చిన దుండగులు ఒక్కసారిగా అతడిపై దాడి చేశారు. దీనికి సంబంధించిన సీసీటీవీ వీడియో వైరల్ అవుతోంది.

కొబ్బరికాయలు కోయడానికి ఉపయోగించే కత్తితో హరిబాబుపై దుండగుడు దాడి చేసినట్లు తెలుస్తోంది. దాడిలో తీవ్రంగా గాయపడిన హరిబాబు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. నగర పోలీసు అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.

హత్య జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దాడికి ఉపయోగించిన వాహనం ఏది.. అందులో వచ్చిన వ్యక్తులు ఎవరు.. హరిబాబును ముందుగానే టార్గెట్ చేశారా అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. హరిబాబును హత్య చేసిన అనంతరం దుండగులు అదే కారులో అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు.. వాహనం ప్రయాణించిన మార్గాలను గుర్తించేందుకు సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగినట్లు సమాచారం.

ఈ హత్యకు మృతుడు హరిబాబు గతంలో ఎదుర్కొన్న కేసుతో ఏమైనా సంబంధం ఉందా అనే కోణం కూడా పోలీసుల దర్యాప్తులో ఉన్నట్లు తెలుస్తోంది. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన యూట్యూబర్ వైష్ణవి ఈ ఏడాది మార్చిలో మృతి చెందగా.. ఆమె భర్త హరిబాబుపై హత్య కేసు నమోదైంది. వైష్ణవి గర్భిణిగా ఉన్న సమయంలో ఆమెపై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆ కేసులో హరిబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో గత కొన్ని నెలలుగా జైలులో ఉన్న హరిబాబు.. ఆ తర్వాత ఇటీవలె బెయిల్‌పై బయటికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హరిబాబు హత్యకు గురికావడంతో పాత కేసుకు, తాజా హత్యకు ఏమైనా సంబంధం ఉందా అనే అంశంపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వైష్ణవి హత్య కేసుకు సంబంధించిన వ్యక్తులు, బంధువులకు ఈ హత్యతో సంబంధం ఉందా అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు.

కోరుట్లకు చెందిన వైష్ణవి సోషల్ మీడియాలో.. 'వైషు అమ్మ' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ ఫేమస్ అయ్యారు. ఈ ఏడాది మార్చిలో ఆమె మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆమె భర్త హరిబాబే వైష్ణవిని హత్య చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో అదనపు కట్నం, కుటుంబ విభేదాలకు సంబంధించిన ఆరోపణలు కూడా నమోదయ్యాయి. ఇప్పుడు అదే కేసులో నిందితుడిగా ఉన్న హరిబాబు నిజామాబాద్‌లో హత్యకు గురికావడంతో రెండు ఘటనల మధ్య సంబంధంపై ఉత్కంఠ నెలకొంది.

# కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై రెవెన్యూ విచారణ..

## రికార్డుల పరిశీలన, శాటిలైట్ మ్యాప్‌లతో ఆరా

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై రెవెన్యూ విచారణ ప్రారంభమైంది. మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు పాత రెవెన్యూ రికార్డులు, సర్వే నంబర్లు, ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను పరిశీలిస్తున్నారు. ఫామ్‌హౌస్ పరిధిలో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందంటూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. భూముల గత, ప్రస్తుత పరిస్థితులను పోల్చేందుకు శాటిలైట్ చిత్రాలను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల వ్యవహారం మరోసారి తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపూర్ పరిధిలోని భూములకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. భూముల సర్వే నంబర్లు, పాత రికార్డులు, ప్రభుత్వ భూములు, పట్టా భూముల వివరాలను సేకరిస్తూ రిపోర్టును తయారు చేసే పనిలో అధికారులు పడ్డారు. కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూములపై వాస్తవాలను తేల్చేందుకు విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. బుధవారం రోజున అసెంబ్లీలో అధికారులను ఆదేశించిన నేపథ్యంలో ఈ ప్రక్రియ మొదలైంది. విచారణను 30 రోజుల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఇందులో భాగంగా మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో పాత ఫైళ్లు, రెవెన్యూ రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. ఎర్రవల్లి, వెంకటాపూర్, పరిసర గ్రామాలకు సంబంధించిన సర్వే నంబర్లను పరిశీలించి.. ఆయా భూముల స్వరూపం, యాజమాన్య వివరాలు, గత రికార్డులను సేకరిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూములు, పట్టా భూములకు సంబంధించిన వివరాలను వేర్వేరుగా పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా ఫామ్‌హౌస్ పరిధి, దాని చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డులపై అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందంటూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలోనే మొత్తం ఫామ్‌హౌస్ విస్తీర్ణం ఎంత.. అందులో పట్టా భూమి ఎంత.. ప్రభుత్వ, అసైన్డ్ భూమి ఏ మేరకు ఉంది అనే అంశాలను అధికారులు నిర్ధారించాలని ఆయన ఆదేశించారు. ఫామ్‌హౌస్ మొత్తం విస్తీర్ణంపై కూడా స్పష్టత తీసుకురావాలని సూచించారు.

అయితే.. ఈ ఆరోపణలు ప్రస్తుతం అధికారుల విచారణలో ఉన్న అంశాలే కాగా.. 388 ఎకరాల భూమి ఫామ్‌హౌస్‌లో భాగమైందా.. భూముల రికార్డుల్లో ఏవైనా అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా.. అనే విషయాలు విచారణ పూర్తయిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భూముల ప్రస్తుత పరిస్థితితో పాటు గతంలో వాటి పరిస్థితి ఎలా ఉండేదనే విషయాన్ని తెలుసుకునేందుకు రెవెన్యూ అధికారులు టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నట్లు సమాచారం. గూగుల్ ఎర్త్ వంటి శాటిలైట్ మ్యాప్‌లలోని పాత చిత్రాలను పరిశీలించి.. గతంలో భూముల వినియోగం ఎలా ఉండేది, ప్రస్తుతం ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా అనే అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

పాత రెవెన్యూ రికార్డులు, సర్వే నంబర్లు, భూముల ప్రస్తుత స్థితి, శాటిలైట్ చిత్రాలను సమన్వయం చేసి అధికారులు వాస్తవ పరిస్థితిని అంచనా వేయనున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే నోటీసులు జారీ చేసినట్లు అధికారికంగా నిర్ధారిత సమాచారం వెలువడే వరకు దీనిని ఖరారు చేయడం సరికాదు. అధికారులు రికార్డుల పరిశీలన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

మరోవైపు, భూములపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు రాజకీయ ఆరోపణలుగా కొట్టిపారేస్తున్నారు. భూముల వివరాలను అధికారిక రికార్డులు, ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇరు కుటుంబాల ఆస్తులపై న్యాయమూర్తి ఆధ్వర్యంలో విచారణ జరపాలని సవాల్ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రెవెన్యూ అధికారులు సేకరిస్తున్న రికార్డులపై ఆసక్తి నెలకొంది.

ఫామ్‌హౌస్ పరిధిలోని భూముల్లో ఏవి పట్టా భూములు, ఏవి ప్రభుత్వ భూములు, ఏమైనా అసైన్డ్ భూములు ఉన్నాయా.. రికార్డుల్లో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమికి మధ్య ఏమైనా తేడా ఉందా వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయిన తర్వాత అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల వ్యవహారం రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

# స్వయం ఉపాధికి చేయూత.. వృద్ధులకు భరోసా







పీపుల్స్‌డైరీ-వరంగల్ : వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ కాశీబుగ్గ లోని స్వశక్తి సదన్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడి, వారి సమస్యలు, అవసరాలు, అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకుని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన "టైలరింగ్ శిక్షణ" పూర్తి చేసిన వారికి టైలరింగ్ శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. స్వశక్తి భవన్ ఇన్‌చార్జి వనం.బాలరాజు కార్యక్రమానికి సంబంధించిన వివరాలను న్యాయమూర్తికి వివరించారు.

అనంతరం ఆనంద ఆశ్రమం వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి, అక్కడ నివసిస్తున్న వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు అందుతున్న ఆహారం, వసతులు, ఆరోగ్య సంరక్షణ, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. వృద్ధులతో కొంత సమయం గడిపి, వారి అవసరాలను తెలుసుకున్నారు. వృద్ధుల పట్ల ఆప్యాయత, గౌరవంతో వ్యవహరించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఆనంద ఆశ్రమం నిర్వహణ, వృద్ధులకు అందిస్తున్న సేవల వివరాలను ఈటెల సమ్మయ్య న్యాయమూర్తికి వివరించారు.

ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి. శ్రీనివాసరావు, దుర్గా భాయ్ మహిళా శిశు వికాస కేంద్రం డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.జయశ్రీ, సీనియర్ సిటిజన్స్



వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మామునూర్ 4వ బెటాలియన్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





పీపుల్స్‌డైరీ-వరంగల్ : మామునూర్ లోని 4వ బెటాలియన్ లో 'ప్రజా పాలన దినోత్సవం'ను ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఈ.వీరన్న ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి పొంది, ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడిన చారిత్రాత్మక సందర్భాన్ని స్మరించుకున్నారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య ద్వారా హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్ లో విలీనం చేశారు. నిజాం నిరంకుశత్వానికి, అరాచక పాలనకు చరమగీతం పలికాడు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం భారత యూనియన్ లో విలీనమైంది. సెప్టెంబర్ 17న ప్రజా పరిపాలన దినోత్సవం నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియ జేశారు. నాటి సాయుధ పోరాట వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించా లని పిలుపునిచ్చారు. ప్రజలకు శాంతిభద్రత ల పరిరక్షణలో సేవలందించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ విజయ్, కార్తీక్, రవి, వెంకటేశ్వర్లు, అధికారులు, పోలీస్ సిబ్బంది, మినిస్ట్రీయల్,యూనిట్ మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# మహిళల భద్రత-మా ప్రధాన లక్ష్యం

- వరంగల్ సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి అన్నారు
- రామప్ప డిఫెన్స్ అకాడమీ కాలేజీలో అవగాహన



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి అన్నారు. హన్మకొండ లోని రామప్ప జూనియర్ కాలేజీ విద్యార్థులతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కానిస్టేబుల్ పూర్ణ మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై,అవగహన కలిగివుండాలని సూచించారు.

ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రామప్ప కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు షీ టీమ్ కానిస్టేబుల్ పూర్ణ, ఇమ్రాన్ గారు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాం, షూ, బెల్ట్‌ల పంపిణీ



**నల్లబెల్లి, సెప్టెంబర్ 17 (పీపుల్స్‌డైరీ) :** నల్లబెల్లి మండలంలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, షూజ్ మరియు బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజుపల్లి, మామిండ్ల వీరయ్యపల్లి గ్రామాల సర్పంచులు ఎరుకల లలిత రఘున, ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు యూనిఫామ్స్, షూజ్, బెల్టులు అందజేశారు. వీరితోపాటు ఈ సమావేశంలో నాగరాజుపల్లి పంచాయతీ కార్యదర్శి డాక్టర్ విష్ణు, ఇరు గ్రామాల ఉపసర్పంచులు బైరి శోభన, కదురు నాగరాజు పాఠశాల ఏఏపిసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, సాధన విఓ నూతన అధ్యక్షురాలు కదురు లావణ్య, గ్రామ పెద్దలు ఎరుకల ఎరుకల రఘుణారెడ్డి, బైరి అశోక్, ఉపాధ్యాయులు కూనమల్ల రాజన్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**పీపుల్స్‌డైరీ-చర్లపల్లి (నడికూడ):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ప్రజాస్వామ్య ప్రస్థానానికి కీలకమైన రోజుగా నిలిచిందని, ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి ఆశయాలను స్మరించుకోవాల్సిన రోజు అని ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడి త్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని "జై హింద్ – జై తెలంగాణ" నినాదాలతో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ, ప్రీ ప్రైమరీ టీచర్ బండి శ్వేత, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీనందిపాటి సంధ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు